RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 22 ISSUE NO : 22 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం, జూలై 9, 2025 Wednesday, July ,9, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## రాష్ట్రపతుల పేర్లు తప్పుగా పలికిన ఖర్గే..!

### - క్షమాపణకు బీజేపీ డిమాండ్

**రాయ్‌పూర్:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలు మరోసారి రాజకీయ దూమారం రేపాయి. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పబ్లిక్ ర్యాలీలో ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించడం వివాదానికి కారణమైంది. దీనిపై వెంటనే స్పందించిన బీజేపీ.. ఖర్గే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.రాయ్‌పూ ర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో మంగళవారంనాడు జరిగిన పార్టీ కార్యక్రమ ంలో ఖర్గే పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరును 'ముర్మ జీ' అంటూ సంబోధించారు. అయితే వెంటనే దానిని స వరించుకుని 'ముర్ము' అని పలికారు. ఆ తర్వాత కొద్ది సేపటికే ఆయన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను 'కోవిడ్' గా సంబోధించడం మరోసారి విమర్శలకు దారితీసింది. ఛత్తీ స్‌గఢ్‌లో పెద్ద సంఖ్యలో చెట్లను కూల్చివేయడంపై ఖర్గే తన ప్రసంగంలో ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ తన ఇండస్ట్రి యల్ మిత్రు లతో కలిసి గిరిజనుల భూములు లాక్కుంటోందని, సహజ వనరులను ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. జల్, జంగిల్, జమీన్‌ను పరిరక్షిం చుకునేందుకు మనమంతా ఐక్యం గా నిలబడాల్సిన అవసరముందని చెప్పారు. 'వాళ్లు (బీజేపీ) మర్మ (ద్రౌపది ముర్ము)ను రాష్ట్రపతిగా, (రామ్‌నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేసామని చెప్పుకుంటారు.

# వైఎస్సార్ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తాం...

ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

ఢిల్లీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్

ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి

రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య

ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ..




**న్యూఢిల్లీ,జులై,08:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించా రు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమా ల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మా ట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథ కాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్ర మాల ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమం త్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## కీలకమైన ఖనిజాలను ఆయుధాలుగా వాడుకోవద్దు..



### బ్రిక్స్ ప్రసంగంలో మోదీ

**రియోడి జనీరో:** అత్యాధునిక సాంకేతిక పరిక రాల తయారీలో కీలకమైన ఖనిజాలను ఏ దేశం స్వార్థ ప్రయోజనాల కోసం వాడు కోకు ండా, ఇతరు లపై ఆయుధాలుగా ఉ పయోగిం చుకునే పరిస్థితి రాకుండా చూడాల్సిన అవస రం ఎంతైనా ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఖనిజాల సరఫరా గొలుసులను ఏర్పాటు చేసుకునేందుకు సభ్యదేశాలు కలిసిక ట్టుగా కృషిచేయాలని బ్రెజిల్‌లోని రియో డి జనీ రో నగరంలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు లో ప్రధాని పిలు పునిచ్చారు. క్రిటికల్ మినరల్స్ రంగంలో చైనా అధిపత్యం పెరుగు తుండటాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ మోదీఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది బ్రిక్స్ అద్యక్ష స్థానంలో భారత్ మానవతా విధానాలకు కీలక ప్రాధాన్యమి స్తుందని మోదీ చెప్పారు. బ్రిక్స్‌ను.. బిల్డింగ్ రీసీలియన్స్ అండ్ ఇన్నొవేషన్ ఫర్ కొవాపరే షన్ అండ్ సస్టెయిన బిలిటీ అనే కొత్త రూపంలో పునర్నిర్వచిం చేందుకు తాము కృషి చేస్తామని చెప్పారు.



## 104కి చేరిన టెక్సాస్ వరద మృతుల సంఖ్య

**వాషింగ్టన్,జులై,08:** ఆకస్మిక వరదలు టెక్సాస్ నగరాన్ని ఘోరంగా దెబ్బకొట్టింది. ఊహించని రీతిలో వరదలు సంభవించడంతో టెక్సాస్ అతలాకుతలం అయిపోయింది. నెలలతరబడి కురవాల్సిన వర్షం.. కొన్ని గంటల్లోనే కుర వడంతో నిమిషాల వ్యవధిలోనే వరదలు ముంచెత్తేశా యి. పైగా వాతావరణ శాఖలో సిబ్బంది కొరత కారణ ంగా ముందు హెచ్చరికలు కూడా లేవు. దీంతో టెక్సాస్ నగర వాసులు ఊహించని ప్రళయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఒక్కసారిగా జలప్రళయం వచ్చిన ట్లు విపత్తు సంభవించడంతో కుటుంబాలకు కుటుంబాలే వరదల్లో కొట్టుకుపోయాయి. అర్ధరాత్రి కావడంతో తప్పిం చుకునే మార్గం లేకప్రాణాలు పోయాయి. టెక్సాస్‌లో ఇప్పటి వరకు 104 మంది చనిపోయారని వైట్‌హౌస్ అ ధికారికంగా ప్రకటించింది. ఇక డజన్ల కొద్దీ గల్లంతైనట్లుగా అధికారులు పేర్కొన్నారు. సమ్మర్ క్యాంప్‌లో ఉన్న పిల్లల ఆచూకీ ఇంకా తెలియలేదు. చెట్లపై అనేక మంది శరీరాలు ప్రత్యక్షమ య్యాయి. చెట్లలోనూ పుట్టల్లోనూ చిక్కుకున్న మృతదేహాలను సహాయ సిబ్బంది వెలికి తీస్తున్నారు. కుండపోత వర్షంసంభవించడంతో గ్వాడాలుపే నది 45 నిమిషాల్లో 26 అడుగులు పెరిగిపోయింది.



## మానుకోట అభివృద్ధికి బాటలు..

### 18 నెలలు కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు – ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మహబూబాబాద్,జులై,08,తెలంగాణ దిశ:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి, 18 నెలలు కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమ లు చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివి క్రమా ర్క మల్లు అన్నాడు. మంగళవారం మహబూబా బాద్ జిల్లాలోని పర్వతగిరి, సోమ్లా తండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను డిప్యూటీ సీఎంభట్టి శంకుసాపన చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మహబూ బాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రారంభమైందన్నా రు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, గిరిజన ప్రాంతాలకు అధిక శాతం నిధులు కేటాయి ంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి బీఆర్ఎస్ నేతలు అభివృద్ధికి, అడ్డుపడుతూ ముఖ్య మంత్రిపై స్థాయికి మించి, విమర్శలు చేస్తున్నారని భట్టి అన్నారు. బీఆర్ఎస్ నేతలు చౌకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఇలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపుని చ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేస్తూ అభ్యర్థులను గెలిపించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండసురేఖ,ధనసరి అనసూయ (సీతక్క),తుమ్మ లనాగేశ్వరరావు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మహబూబా బాద్‌ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యేలు నాగరాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌కు రచ్చ చేయడం తెలుసు..

# చర్చ చేయడం రాదు: కేటీఆర్

**హైదరాబాద్,జులై,08,తెలంగాణ దిశ:** రాష్ట్రంలో రైతు సంక్షేమంపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాలు విసిరిని వి షయం తెలిసిందే. అయితే, ఆ సవాలును స్వీ కరించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెప్పినట్లుగానే ఇవాళ ఉదయం సరిగ్గా 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌నకు చేరుకున్నారు. సీఎం రాక కోసం కాసేపు వేచి చూసి కేటీఆర్ అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ నోటికొచ్చినట్లు గా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలు అన్నారని.. బాండ్ పేపర్లు రాసిచ్చారని ఎద్దేవా చేశారు. బూతులు మాట్లాడరే తప్ప.. 18 నెలలుగా చేసిందేమి లేదని



ఫైర్ అయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతులను కూడా మోసం చేశారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకుండా పదే పదే రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఇదే రేవంత్ రెడ్డి సవాళ్లు విసిరి మాట తప్పారని తెలిసినా.. రైతు సంక్షేమంపై చర్చకు సవాలును స్వీకరిం చామని అన్నారు. చర్చకు సీఎం రాకపోయినా.. మంత్రులైనా వస్తారని అనుకున్నామని కామెంట్ చేశారు. రేవంత్‌కు రచ్చ చేయడం తెలుసు చర్చ చేయడం రాదని సెటైర్లు వేశారు. తెలంగాణలో నీళ్లు,నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందని, కానీఈ రేవం త్ పానలో నీళ్లు కూడా ఆంధ్రాకు తరలిపో తున్నాయని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టు పాలన నడుస్తుందని అన్నారు. తెలంగాణ రైతులను మోసం చేస్తూ నీళ్లుఏమో గురువు చంద్రబాబుకు, నిధులు ఢి ల్లీకి, నియా మకాలు రేవంత్ రెడ్డి తొత్తులకి పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం



**హైదరాబాద్,జులై,08,తెలంగాణ దిశ:** ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బంజారాహిల్స్ కొమురం భీంభవన్‌లో జీహెచ్ఎంసీ శానిటేషన్‌సిబ్బందికి మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో మంత్రి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలోఅధునాతన యంత్రాలు , సిబ్బందికి ఇచ్చే మందులు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం జీహెచ్ ఎంసీ శానిటేషన్ సిబ్బందికి వ్యక్తిగత పరికరాల కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన తో కలిసి మాట్లాడుతూ.. స్వచ్ఛ నగరాల్లో హైదరాబాద్ రాజధాని దేశంలో నంబర్-1 ఉండడానికి ఇక్కడ శానిటేషన్ సిబ్బంది కృషి అభినం దనీయమన్నారు.

## భద్రాచలం ఆలయ

# ఈవోపై దాడి...

### స్పృహ తప్పి పడిపోయిన ఈవో రమాదేవి

ఆక్రమణదారులకి, దేవాదాయ శాఖ ఉద్యోగుల మధ్య వివాదం



**భద్రాచలం,జులై,08,తెలంగాణ దిశ:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఈవోరమాదేవిపై భూ కబ్జాదారులు దాడి చేశా రు. దాడిలో ఆలయ ఈవో స్పృహ తప్పి పడిపో యారు. అప్రమత్తమైన సిబ్బంది, స్థానికులు ఈవో రమాదేవిని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వెంటనే చికిత్స అందించడంతో ఆమె తేరుకున్నారు. భద్రాచలం ఆలయంకు చెందిన భూములు కబ్జా వ్యవహార ంలో కొద్ది రోజులుగా ఆక్రమణదారులకి, దేవా దాయ శాఖ ఉద్యోగుల మధ్య వివాదం కొనసా గుతోంది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి పురుషోత్తపట్నంలో 889.50 ఎక రాల భూమి ఉంది. ఆలయ భూములు పుర ుషోత్తపట్నంలో కబ్జాకి గురవుతున్నాయి. భూము లను దేవస్థానా నికి అప్పగించాలని ఏపీ హైకో ర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వు లను బేఖాతరు చేసి.. ఆక్రమణదారులు నిర్మా ణాలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఈవో రమాదేవి ఈరోజు ఘటనా స్థలానికి చేరుకుని ఆక్రమణకు గురవుతున్న భూముల్ని భూకబ్జా దారుల నుంచి కాపాడే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో ఆలయ సిబ్బంది,భూకబ్జా దారుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈవో రమాదే విపై కబ్జాదారులు దాడి చేశారు. దాడిలో ఆమె స్పృహ కోల్పోయారు. భద్రాచలం ఆలయ ఈవో రమాదేవిపై పురుషోత్తపట్నం గ్రామస్తులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఆలయ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు వెళ్లినఈవోపై దాడికి పాల్పడ్డారు. ఈదాడిలో రమాదేవి స్పృహ కోల్పో యారు. ఆమెను భద్రాచలం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తాజాగా ఈ దాడి ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖస్పందించారు. దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎక్కడైనా..రూల్స్ విరు ద్ధంగాఎండోమెంట్ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్టు పెడుతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మిగడ్డలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు





**ఏఎస్ రావునగర్, జూలై 08, (తెలంగాణ దిశ)** :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మిగడ్డ లో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, బి రాఘవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన, అభివృద్ధి, ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివాన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తు చేశారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 అలాగే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజు రియంబర్స్ మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు పెద్ది నాగరాజు, పాకాల రాజు, పెద్ది శ్రీనివాస్, అల్లూరయ్య, అనిల్ కుమార్, భద్ర గామా నరసింహ, మామిడి శ్రీనివాస్, తాళ్లపల్లి సందీప్ గౌడ్, సింగం కిరణ్, సుంకు శ్రీకాంత్ రెడ్డి, జమ్మిగడ్డ శ్రీనివాస్, పొన్నాల రమేష్ చారి, యు. స్వామి, సాహిబ్, సలీం, రావు, పీరా, దస్తగిరి, రహమతుల్లా, ఇబ్రహీం, ఎల్లేశా, అల్లా బక్షి అక్బర్, ముత్తు, నరసింహ, హుస్సేన్, ఎస్ఏ సత్తార్, సుభాని, ఎస్ఎం. సుభాన్, ఉషారాణి, పద్మ గౌడ్, రాణి, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నేలపై చెరగని జ్ఞాపకం





**కుత్బుల్లాపూర్, జూలై 08, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ అభిమానులు, సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్, సురేష్ రెడ్డి, చిట్ల దివాకర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్ తదితరులు మహనీయుడు విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహా నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంబాశివా రెడ్డి, కుమార్ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్, మేకల మధుసూదన్, స్వామి, నాగ శ్రీనివాస్, సలీం, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి అభిమానులు, వెంకటేష్ ( వైయస్), వెంకట్ రావు, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ముకంటి, లక్ష్మాజీ, వెంకరెడ్డి, రవీందర్, బుజ్జి, రవి ప్రసాద్, శివ, యువకుడు ఆవుల రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన






**కుత్బుల్లాపూర్, జూలై 08, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని బాచుపల్లి పరిధిలోని డివిజన్ 1, క్రాంతి నగర్,17 వ డివిజన్ సాయికృష్ణాజాహిల్స్ కాలనీలలో మంగళవారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయా కాలనీలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని కాలనీవాసులు గత నెల హన్మంత్ రెడ్డి మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఆయన కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించారు. రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో ఆయా కాలనీవాసులు హన్మంత్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, విక్రమ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, హరియ నాయక్, క్రాంతి గౌడ్, భరత్ రెడ్డి, కె వెంకటేశ్వర్లు, కె. జనార్దన్ రెడ్డి, నాగేశ్వరరావు, సందీప్, చైతన్య కుమార్, విజయ్ కుమార్, జీవి. రెడ్డి, నవీన్, ప్రభాకర్, బుగ్గ రెడ్డి, శ్రీధర్, సురేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తున్న రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## - కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, జూలై 08, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాకు సీఎం రేవంత్ రెడ్డి ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ఎస్ సీ సెల్ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు హజ్మీరా మహేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞత కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, వివిఎస్. ప్రకాష్ రెడ్డి, వి. శ్రీనివాస్, సునీల్, సంతోష్,రేవంత్, జూపల్లి రాజేష్, తండా అసోసియేషన్ సభ్యులు బాలు నాయక్,నరేష్ నాయక్, దాము నాయక్, జీతూ నాయక్, వినోద్ నాయక్,శేఖర్ నాయక్, పవన్ నాయక్, వెంకట్ నాయక్, లింగ నాయక్, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ విజయందర్ రెడ్డ





**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 08, (తెలంగాణ దిశ)** :ఆన్ లైన్ ద్వారా భూ భారతి లో వచ్చిన దరఖాస్తులను, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మేడ్చల్ తహసీల్దారును ఆదేశించారు. మంగళవారం ఆయన మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదుస్సులు, మీ సేవా సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. అందులో ఎన్ని పరిష్కరించారని ఎంఆర్ఓను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు. కార్యాలయ ఫైళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంఆర్ఓ భూపాల్, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చక్రిపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాండు ముదిరాజ్ ఘనంగా సన్మానం





**కుషాయిగూడ, జూలై 08, (తెలంగాణ దిశ)** :చక్రిపురం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డల పాండు ముదిరాజ్ కు కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు పిట్టల నాగరాజు మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, దృఢ సంకల్పమే విజయం సాధించడానికి మూలధనమని, పాండు ముదిరాజ్ ఇందుకు నిదర్శనమని అన్నారు. 22 ఏళ్లుగా గ్రూప్ రాజకీయాలతో ఇబ్బందులు పడిన చక్రిపురం కాలనీవాసులు మార్పుకు ఓటేసి, సమగ్ర అభివృద్ధికి దోహదపడే నాయకుడిని ఎన్నుకున్నారని, ఇది వ్యక్తిగత గెలుపు కాదని, ప్రజల విజయానికి సంకేతమని తెలిపారు. ప్రజలతో సఖ్యతగా, ప్రతి చిన్న సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఐక్యంగా ముందుకెళ్లాలని పాండు ముదిరాజ్ ను కోరారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు బొల్లా శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ ముదిరాజ్, రెడ్డబోయిన రాజు ముదిరాజ్, కొలిపాక కనకయ్య ముదిరాజ్, రామచంద్రం ముదిరాజ్, సిహెచ్. వెంకటేశ్వర్లు ముదిరాజ్, దొంతు రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ లో ఘనంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూలై 08, (తెలంగాణ దిశ)** :దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం షాపూర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన, అభివృద్ధి, ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివాన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తు చేశారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 అలాగే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజు రియంబర్స్ మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలను పరిష్కరిస్తా : లక్ష్మారెడ్డి

## - ఎమ్మెల్యే ను కలిసిన చక్రిపురం కాలనీ నూతన కార్యవర్గం



**చర్లపల్లి, జూలై 08, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీలో చక్రిపురం సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గడ్డల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా సోమసాని అశోక్ ఎన్నికయ్యారు. మంగళవారం సైనిక్ పురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండారెడ్డి, లాల్ సింగ్, సంయుక్త కార్యదర్శులు బి. భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, కోశాధికారి జగన్మోహన్ రెడ్డి ఉప కోశాధికారి యాకయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం. చంద్రారెడ్డి, వి. బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్ లో బోనాల పండుగ





**హైదరాబాద్, జూలై 08, (తెలంగాణ దిశ)** :మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో మంగళవారం బోనాల పండుగను నిర్వహించారు. ఆషాఢ మాసం సందర్భంగా పటేల్ నగర్ లోని భూ లక్ష్మమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ తాళాలు, భాజా భజంత్రీలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపు నిర్వహించారు. బోనాల ఉత్సవాలలో మహిళా కాంగ్రెస్ నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నేతలు నీలం పద్మ, రాజనోల్ల లక్ష్మి, జూపల్లి శోభారాణి, మెరుగు సునీత, జాజాల రమ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా చిన్నాభిన్నమైన దేవేందర్ నగర్ చౌరస్తా

## - తక్షణమే మరమ్మతులు చేపట్టాలి




**కుత్బుల్లాపూర్, జూలై 08, (తెలంగాణ దిశ)** :వర్షాల కారణంగా చిన్నాభిన్నమైన దేవేందర్ నగర్ చౌరస్తాలో తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని బిజెపి నాయకులు, గాజుల రామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి డిమాండ్ చేశారు. మంగళవారం వర్షాల కారణంగా దెబ్బతిన్న దేవేందర్ నగర్ చౌరస్తా తో పాటు రావినారాయణరెడ్డి నగర్ ఈస్ట్ రహదారిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణమే అధికారులతో మాట్లాడి ప్రయాణికులు, పాదచారులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకు మురళీకృష్ణ, భాస్కర్, జోగారావు, ఈశ్వర్, టెంపుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## యుద్ధంలోకి లాగుతున్న ఇజ్రాయిల్

ఇజ్రాయిల్ ఘర్షణను పెంచుతూ పోయి, పశ్చిమాసియాను ఒక విస్తృత యుద్ధంలోకి లాగుతోంది. ఇజ్రాయిల్ ఒక సంవత్సర కాలంగా, గాజాలో మానవ హననాన్ని సాగిస్తోంది. లెబనాన్ లోకి ఇజ్రాయిల్ ప్రవేశించిన తరువాత, ఇరాన్‌పై మిస్సైల్ దాడికి తెగబడింది. తరువాత ఈ యుద్ధం ఇంకేమాత్రమూ గాజాకు పరిమితమై లేదు. ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేస్తామని ఇజ్రాయిల్ బెదిరిస్తున్నదంటే, అమెరికా ఇస్తున్న పూర్తి మద్దతుతోనే. ఇప్పుడీ యుద్ధం ఒక నూతన దశలోకి ప్రవేశించింది. యెమెన్, సిరియా, ఇరాక్‌లు ఈ విస్తృతమైన యుద్ధంలోకి లాగబడ్డాయి. దీని ప్రభావం, ఆ ప్రాంతాన్ని దాటి ప్రపంచమంతటా పడుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ జంటగా యుద్ధాన్ని పెంచుతూ తగ్గిస్తూ, చెలగాటమాడుతున్నాయి.కానీ ఒక విషయం మరచిపోకూడదు. మొదటి ప్రపంచ యుద్ధం రావాలని, ఆనాడు ఏ పెద్ద దేశమూ అనుకోలేదు. తాము ఒక మెట్టు ఎక్కి బెదిరిస్తే, మిగిలిన వాళ్ళు ఒక మెట్టు దిగుతారని అనుకున్నారు. అమెరికన్ తాత్వికుడు జార్జ్ శాంతాయన చెప్పినట్టు 'గతాన్ని మరిచిపోయిన వాళ్ళు, మళ్లీ ఆ గతాన్ని పునరావృతం కానిస్తారు.' అయితే ఈసారి మాత్రం ఏ యుద్ధమైనా అణ్వాయుధాలతోనే ముగుస్తుంది. ఇరాన్‌లో ఉన్న న్యూక్లియర్ వ్యవస్థలను, ఇజ్రాయిల్ నాశనం చేయటానికి అమెరికా సహకరిస్తే, ప్రపంచ యుద్ధం ప్రారంభమైనట్టు అనుకోవాల్సి వస్తుంది. రష్యా, చైనాలు పశ్చిమాసియాలో మరో నయా వలసను అంగీకరించడం కష్టం కాబట్టి, ఈ పరిస్థితి తప్పదు. ఇజ్రాయిల్ దాడి గాజాలోని, పౌర సదుపాయ వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేసింది. 42,000 మందిని చంపింది. భవనాలను కూల్చింది. 19 లక్షల ప్రజలను–అంటే పది మందిలో తొమ్మిది మందిని–నిర్వాసితులను చేసింది. పాలస్తీనా గతకాలపు విధ్వంసం (నక్బా) సందర్భంగా, శరణార్థులుగా వచ్చిన వాళ్లే గాజాలో ఎక్కువ. గాజా ప్రజలపై ఆ యుద్ధం కొనసాగుతూనే ఉంది. అయితే ఆ యుద్ధం లెబనాన్ లోకి ప్రవేశించిన తర్వాత, ఇరాన్ లాగబడ్డ తర్వాత, గాజాపై దృష్టి కొంచెం తగ్గింది. యుద్ధం ఒక విస్తృత దృశ్యం. దాన్ని అర్థం చేసుకునే ముందు, కొన్ని అంశాలను మనం గుర్తుపెట్టుకోవాలి. సిరియాలో ఉండే ఇరాన్ ఎంబసీపై బాంబులు వేసి, ముఖ్యులైన మిలటరీ, దౌత్య ప్రముఖులను చంపింది. సిరియాపై దాడి చేసిందీ ఇజ్రాయిలే. ఓస్లో ఒప్పందం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా వాగ్దానం చేస్తే, దాన్ని తుంగలో తొక్కి, అత్యధిక భాగాన్ని ఆక్రమించిందీ ఇజ్రాయిలే. అయితే గాజా యుద్ధాన్ని, ఇజ్రాయిల్ ఎందుకని లెబనాన్ లోకి విస్తరించింది? పేజర్, వాకీటాకీ పేలుళ్లు, హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రుల్లా హత్య, లెబనాన్ దురాక్రమణ–ఇవేవీ తెలివైన సైనిక చర్యలుగా అనిపించవు. గాజా అనే చిన్న ముక్కలో ఉన్న, హమాస్‌ను మట్టుబెట్టాలనే సైనిక లక్ష్యాన్ని కూడా, ఒక సంవత్సరం అయినా, ఇజ్రాయిల్ సాధించలేకపోయింది. అమెరికా, నాటోలకున్న వ్యూహాత్మక లక్ష్యాలతో, ఇజ్రాయిల్‌కు వున్న మరో రెండు లక్ష్యాలను అనుసంధానించి చూస్తే తప్ప, ఇజ్రాయిల్ చర్యలు అర్థం కావు. పశ్చిమాసియాపై అమెరికా నియంత్రణ బలహీనపడటం (పాశ్చాత్య దేశాలు, అట్లాంటిక్ దేశాలు దీన్నే మధ్య ప్రాచ్యం అంటారు), ఇరాన్ బలపడటం, ఇరాక్ దురాక్రమణ తర్వాత అక్కడి ప్రజల నుండి దూరం కావడం, సిరియా పాలకుల్ని తొలగించ లేకపోవడం–ఇవన్నీ అమెరికా దృష్టిలో వైఫల్యాలు. అవసరమైతే సైన్యాన్ని ఉపయోగించి అయినా, పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా ప్రయోజనాలను కాపాడాలనే కార్టర్ సిద్ధాంతానికి ముప్పు ఏర్పడినట్లు అమెరికా భావిస్తున్నది. గల్ఫ్ చమురును అమెరికా తన సొంత చమురు నిల్వల వ్యూహాత్మక పొడిగింపుగా భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. అలాగే ఇజ్రాయిల్‌ను కూడా, తమకు మిలిటరీ పొడిగింపుగా అమెరికా, నాటో, పాశ్చాత్య దేశాలు భావిస్తున్నాయి. అందుకే ఇజ్రాయిల్‌కు ఈ దేశాలన్నీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నాయి. ఇరాన్‌తో శత్రుత్వం కొనసాగుతూ వస్తుందన్నా, ఇరాక్, సిరియా, లిబియా దేశాల ప్రభుత్వాలను కూల్చాలనే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నా దానికి కారణం ఇవే. హమాస్ రాజకీయ విభాగపు అధినేత ఇస్మాయిల్ హనియే హత్యతో, గాజాలో జరుగుతున్న యుద్ధం, ఇరాన్‌కు లెబనాన్‌కూ విస్తరించింది. హనియే ఖతార్‌లో ఉండేవాడు. కానీ ఇరాన్ కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొనడానికి, టెహ్రాన్ వచ్చి హత్యకు గురయ్యాడు. దానికి ప్రతిగా ఇజ్రాయిల్‌పై పరిమిత మిస్సైల్ దాడి చేసినా, ఇరాన్ ఆ సమాచారం అమెరికాకు, దాని మిత్రదేశాలకు ముందే ఇచ్చింది. అయితే, నస్రుల్లా హత్యకు ప్రతీకారంగా ఇరాన్ జరిపిన దాడి చాలా తీవ్రమైనది. మూడు స్థాయిలలో ఉన్న ఇజ్రాయిల్ రక్షణ ఛత్రాన్ని (మిస్సైల్ దాడిని తట్టుకోగలిగిన ఛత్రం) అది ఛేదించగలిగింది. 'మిలిటరీ వాచ్' పత్రిక కథనం ప్రకారం, ఇజ్రాయిల్ విమాన స్థావరాలలో ఉండే వాయుసేనకు (ఎఫ్ 35, ఎఫ్ 15) తీవ్రమైన నష్టమే జరిగింది. టెల్అవీవ్‌లో ఉండే ఇజ్రాయిల్ వేగు సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయం నేల మట్టమైందని కూడా ఆ వెబ్‌సైట్ ప్రకటించింది. ఈ కథనం వాస్తవమైతే, ఇజ్రాయిల్ గొప్పలు చెప్పుకొనే మూడంచెల రక్షణ వ్యవస్థ డొల్లతనం వెల్లడవుతున్నది. ప్రపంచమంతా ఒక పద్ధతి ప్రకారమే నడవాలని ప్రకటించుకునే, ఈ పాశ్చాత్య దేశాల, నాయకులు–ముఖ్యంగా మాజీ వలసాధిపత్య దేశాలు–ఇరాన్ అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘించిందని, దాని పర్యవసానాలు తప్పవని రంకెలు వేస్తున్నాయి. ఇజ్రాయిల్ నస్రుల్లాను హత్య చేసినప్పుడు, పేజర్లు వాకీటాకీలు పేల్చి హిజ్బుల్లా సభ్యుల, పౌరుల ప్రాణాలు తీసినప్పుడు, ఆమోద ప్రాయంగా వీరే తలలాడించారు. అటువంటి రహస్య పేలుడు పనిముట్లను వాడటాన్ని అంతర్జాతీయ చట్టాలు నిషేధించాయి. లెబనాన్‌లో జరిగిన ఈ పేలుళ్లను, ఒక విధమైన టెర్రరిజం అని ఒక మాజీ సిఐఏ డైరెక్టర్ లియో పానట్టా అన్నాడు. సప్లై చెయిన్ల ద్వారా ఉగ్రవాద చర్యలు జరిగితే, ఇక తర్వాత తరువాత ఏం జరుగుతుందో? అని ప్రజలు భయభ్రాంతులవుతారని ఆయన అన్నాడు. హ్యూమన్ రైట్స్ వాచ్ డైరెక్టర్ (మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా) లామాఫఖి వ్యాఖ్యానిస్తూ" మానవ హక్కుల చట్టాలు, సంప్రదాయాలూ బూబీ ట్రాప్స్ వాడకాన్ని నిషేధిస్తున్నాయి. ఎందుకంటే, లెబనాన్‌లో లాగా, అవి అమాయకులైన పౌరుల ప్రాణాలకు ముప్పు తెస్తాయి కాబట్టి" అన్నాడు. బీరుట్‌లో బహుళ అంతస్తుల భవనాన్ని, అమెరికాలో తయారైన బాంబులు, ఎయిర్ క్రాఫ్ట్‌ల సహాయంతో కూల్చి, నస్రుల్లాను, ఇతర పౌరులను చంపారు. నస్రుల్లా ఎన్నికలలో పాల్గొంటున్న ఒక రాజకీయ పక్ష నాయకుడని, వైద్యశాలలు, విద్యాలయాలు లాంటి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని తెలిసిందే. కానీ దీనిపై అమెరికానోరు విప్పడం లేదు. అమెరికాలో తయారైన ఎఫ్ 15 విమానాలు మోసుకొచ్చిన 2 వేల పౌండ్ల బాంబులు, 80 వేల కేజీల పేలుడు పదార్థాలతో భూగర్భ బంకర్లను, భవనాలను పేల్చివేశారు. స్వేచ్ఛా ప్రపంచపునాయకుడిగా చెప్పుకునే అమెరికా దీనికి ఏ విధంగా ప్రతిస్పందించింది? ఇజ్రాయిల్‌ను అభినందించడం ద్వారా. ఇక అమెరికన్ మీడియా, అధికార ప్రతినిధులూ ఒకవైపు అమెరికా అధ్యక్షుడి ఆమోద ప్రకటనలతో, తమ ఆమోదాన్ని కలిపి ప్రసారం చేస్తున్నారు.

# కుషాయిగూడ పిహెచ్ సీ లో మహిళల రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం












**కుషాయిగూడ, జూలై 08, (తెలంగాణ దిశ):** కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(జమ్మిగడ్డ)లో మంగళవారంమహిళల రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు. మాజీ ఎమ్మెల్యేలు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, ఎంపీపీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, ఐఓఎల్ స్టేట్ హెడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పియూష్ మిట్టల్, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ జాతీయ సభ్యులు మంకెనా శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ పి. రమేష్ శేఖర్ రెడ్డి, పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. మహిళలకు ప్రాథమిక స్థాయిలో ఉన్న బ్రెస్ట్ క్యాన్సర్ ను గుర్తించే మిషన్ ను అంద జేయడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శోభ, పిహెచ్ సీ ఇంచార్జీ డాక్టర్ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, కనుకుల రజనీకాంత్ రెడ్డి, షేక్ అబ్దుల్ రహీం, చల్లా ప్రభాకర్, సంపత్ రావు, కాసం మహిపాల్ రెడ్డి, సాహెబ్, తాళ్ల ఆనంద్ గౌడ్, సజ్జా రామతులసీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### - ఉప ముఖ్యమంత్రికి టీఎస్ జెయు వినతి



**మహబూబాబాద్,జూలై 08, (తెలంగాణ దిశ) :**జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకుఅందజేసిన వినతిపత్రంలో కోరారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు మహబూబాబాద్ పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ సమక్షంలో వీరభద్రం అందజేశారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

అదే విధంగా జిల్లా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా ఇందిరమ్మ గృహాలు మంజూరీ చేయాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని చిర్రగోని ఉదయ్ ధీర్ తెలిపారు.

# ఘనంగా శాఖంబరి దేవి అమ్మవారి పూజ



**కుత్బుల్లాపూర్, జూలై 08, (తెలంగాణ దిశ) :**జగద్గిరిగుట్ట లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శాఖంబరి దేవి అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పార్సి ప్రకాష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి అన్నయ్య గుప్త, రేగూరి ప్రవీణ్, రమేష్ గుప్తా, వాస శ్రీనివాసులు, విజయ్ కుమార్, ఆకుల ప్రభాకర్ గుప్త, జగదీష్ గుప్తా, శేఖర్ గుప్తా, ఉపేందర్ బిరెల్లి చంద్రశేఖర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# శాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల్లోకి తేవడమే కేంద్రం లక్ష్యం

### కేంద్రమంత్రి కుమారస్వామి

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. ఈ విషయంపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ఉక్కు రంగం ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నా రు. 'విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు' అనే నినాదంతో, ఎన్నో పోరాటాలతో ఏర్పాటైన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు, రాజకీయ పార్టీలు చాలా రోజులుగా పోరాటం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలువరిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ నిర్ణయానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది."విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. నిన్నటి మంత్రివర్గ సమావేశంలో, ఈ ప్లాంట్ కోసం రూ.10,000 కోట్లకు పైగా ఈక్విటీ మద్దతును అందించాలని నిర్ణయించాము. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో ఉక్కు రంగం ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నా ము"– ప్రధాని మోదీవిశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల్లోకి తేవడమే కేంద్రం లక్ష్యమని కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు. రానున్న రెండు, మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ ను దేశంలోనే నంబర్ వన్ గా చేస్తామన్నారు. ఇకపై స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదన్నారు. ఈరోజు ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ మొదటిదేనని, భవిష్యత్తులో మరిన్ని ఆర్థిక సాయాల ప్రకటనలు చేస్తామని కేంద్రమంత్రి ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు గెలిచారు. ఈ రోజు, నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. టీడీపీ–జేఎస్పీ–బీజేపీ కూటమికి సేవ చేయడానికి ఆశీర్వదించినందుకు రాష్ట్ర ప్రజలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణంలో మనం గెలిచాము. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా , జేపీ నడ్డాకు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు పట్ల వారి నిబద్ధతకు ధన్యవాదాలు. ఈ విజయం సాధించినందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి అభినందనలు. ఈ విజయం చివరి ఓటు వేసే వరకు అన్ని అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొన్న మా నాయకులు, కార్యకర్తల కృషి అంకితభావం ఫలితంగా భావిస్తున్నాను. వారి అచంచలమైన నిబద్ధతకు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నాను. ఈ అద్భుతమైన విజయానికి వారిని అభినందిస్తున్నాను. ప్రధాని మోదీ స్టీల్ ప్లాంట్‌కు అచంచలమైన మద్దతు ఇచ్చినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇది వికసిత్ భారత్–వికసిత్ ఆంధ్రలో భాగంగా ప్రధానమంత్రి మోదీ జాతి నిర్మాణం, దార్శనికతకు దోహదపడుతుందని నేను హామీ ఇస్తున్నాను.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి.కుమార స్వామి మద్దతు, సానుకూల ప్రతిస్పందనకు ప్రత్యేక ధన్యవాదాలు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఒక కర్మాగారం కంటే ఎక్కువ – ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల పోరాటాలు, స్ఫూర్తికి స్మారక చిహ్నంగా నిలుస్తుంది.అందరి హృదయాలలో,ముఖ్యంగా వైజాగ్ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఇది కేవలం ఎన్నికల హామీ కాదు. ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులురాబోతున్నాయి"– సీఎం చంద్రబాబు"ఆంధ్రులహక్కు విశాఖ ఉక్కు అంటూ ఒకనాడు ఆంధ్రులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు పరం చేస్తామని కేంద్రం అంటే కేవలం రూ.7000 కోట్లకు అమ్మేయడానికి ఓకే అన్నది గత వైసీపీ ప్రభుత్వం. స్టీల్ ప్లాంట్ భూములను కారు చౌకగా కొట్టేయడానికి ప్లాన్ చేసింది జగన్ అండ్ కో. కానీ విశాఖ ఉక్కుకు అండగా నిలబడ్డారు చంద్రబాబు.

# పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు

### మంత్రి సవిత ముందే బాహాబీకి దిగిన నేతలు

కడప: పులివెందుల టిడిపిలో విభేదాలు భగ్గుమన్నాయి. మంత్రి సవిత ముందే నేతలు బాహాబాహీకి దిగారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గు మన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో మంగవారం జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. నియోజకవర్గంపై తామే ఆధిపత్యం చెలాయిం చాలని ఇరువర్గాల వారు గొడవకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది. కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబా బు ఆలోచన చేస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్ర మాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే పులివెందుల టీడీపీలో నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీ–డీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టీ–డీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఆధిపత్య పోరు జరుగుతోంది.

# పేదల రాజధాని ఎక్స్‌ప్రెస్..గరీభ్ రథ్




**హైదరాబాద్,తెలంగాణ దిశ:** భారతీయ రైల్వే నిత్యం లక్షలాది మంది గమ్యస్థానా లకు చేరుస్తున్నది. ఇందులో అత్యాధునిక సౌకర్యాలను బట్టి ప్రయాణికుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నది. రైలు స్లీపర్, జనరల్ కోచ్‌లు, చైర్‌కార్, ఏసీ కోచ్‌లలో చార్జీలు ఎక్కువగా ఉంటాయి. అలాగే, వందే భారత్, రాజధాని, శతాబ్ది రైళ్లలోనూ టికెట్ల ధరలు భారీగా ఉంటాయి. అయినా, చాలామంది టికెట్ల ధరలు ఏమాత్రం లెక్క చేయకుండా రైళ్లలో ప్రయాణం చేసేందుకు ఆసక్తి చూపుతుంటారు. రైలు ప్రయాణ వేగం, అందులో అందించే సేవల కారణంగా టికెట్ల ధరలు భారీగా ఉంటాయి.డిమాండ్, సీట్ల లభ్యతను బట్టి కూడా ఆయా రైళ్లలో టికెట్ల ధరలు మారుతూ వస్తుంటాయి. ఇందులో ధరలు కొన్ని సార్లు విమాన టికెట్లతో సమానంగా ఉంటాయి. అయితే, ప్రీమియం రైళ్లలో అందించే సౌకర్యాలతో సమానంగా మధ్య తరగతి, దిగువ ఆదాయ వర్గాల ప్రయాణికులు సైతం ఏసీ కోచ్‌లలో ప్రయాణించేలా ఈ రైలును అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. స్పీడ్ పరంగా ఈ రైలు సైతం వందే భారత్, రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో పోటీపడడం విశేషం. ఇంతకీ ఆ రైలు పేరు ఏంటో చెప్పలేదు కదూ.. అదేనండి గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలులో ప్రయాణానికి కిలో మీటరుకు కేవలం 68 పైసలు మాత్రమే చార్జీ వసూలు చేస్తారు. కేంద్రం ప్రతిష్టాత్మక ంగా తీసుకువచ్చిన వందే భారత్ రైలు సగటు వేగం గంటకు 66 నుంచి 96 కిలోమీటర్ల వేగం కాగా.. గరీబ్ రథ్ రైలు సగటు వేగం గంటకు 70 నుంచి 75 కిలోమీ టర్లు. అలాగే, రైలులో ఫుల్ ఏసీ సౌకర్యం అంటుంది. ఇక చార్జీలు కూడా తక్కువ గానే ఉంటాయి. ఈ చార్జీ తోనే ఏసీ కోచ్‌లోనే ప్రయాణం చేయొచ్చు. అందుకే ఈ రైలును పేదల రాజధాని ఎక్స్‌ప్రెస్‌గా పిలుస్తుంటారు. తక్కువ ఖర్చుతో ఏసీ కోచ్‌లలో పేదలు ప్రయాణించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ రైలును 2006 అక్టోబర్‌లో తొలిసారిగా పట్టాలెక్కించింది. తొలి రైలు బిహార్‌లోని సహర్సా నుంచి అమృత్‌సర్‌కు నడిచిందింది. ప్రస్తుతం ఈ రైలు దేశవ్యాప్తంగా 26 మార్గాల్లో నడుస్తున్నది.ఢిల్లీ–ముంబయి, పాట్నా–కోల్‌కతా తదితర మార్గాల్లో నడుస్తున్నది. ఇక చెన్నై నుంచి ఢిల్లీ హజ్రత్ నిజాముద్దీన్ మధ్య నడుస్తుండగా.. ఇదే దేశంలో అత్యధిక దూరం ప్రయాణించే గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ కావడం విశేషం. ఈ రైలు 2075 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. రైలు చెన్నై నుంచి ఢిల్లీకి 28 గంటల 30 నిమిషాల్లో చేరుతుంది. ఈ రైలులో టికెట్ ధర రూ.1500 మాత్రమే. ఇక గరీబ్ రథ్ రైళ్లు ఎప్పుడూ ఫుల్ బిజీగా ఉంటాయి. మధ్య ఓ గరీబ్ రథ్ రైలు నడుస్తుంది. విశాఖపట్నం సికింద్రాబాద్ (12739–12740) మధ్య రైలు రాకపోకలు సాగిస్తుంది. అలాగే, సికింద్రాబాద్ నుంచి కర్నాటకలోని యశ్వంత్‌పూర్ (12735–12736) మధ్య మరో రైలు నడుస్తుంది.

# యువత చూపు.. మద్యపాన నిషేధం వైపు..!

**ఆత్మకూర్,తెలంగాణ దిశ:**గట్టికల్‌లో మద్య నిషేధానికి కదిలిన యువకులు అర్ధరాత్రి వరకు గొడవలు, ఘర్షణలు, నలభై ఏళ్లకే కాలేయం, మూత్రపిండాలు దెబ్బతిని ఇంటిపెద్ద మృతి, చిన్న వయసులోనే వితంతువుగా మారిన మహిళలు, వారిపై పిల్లల భారం, తాగొచ్చి భర్త చేసే అల్లరికి తాళలేక పుట్టింటికి వెళ్లిన భార్య.. ఆలూమగల పంచాయితీలో నలిగిన చిన్నారులు.. ఇవీ పల్లెల్లో విచ్చలవిడి మద్యం విక్రయాలతో కనిపిస్తున్న హృదయ విదారక దృశ్యాలు. పగలూ, రాత్రి మద్యం విక్రయించే గొలుసు దుకాణాలు పచ్చని సంసారాల్లో చిచ్చురేపుతున్నాయి. కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయి. ఈ ఘటనలను కళ్లారచూసిన యువత మద్యపాన నిషేధం వైపు అడుగులు వేస్తోంది. సూర్యాపేట జిల్లాలోని ఆత్మకూర్(ఎస్) మండలంలో పలు గ్రామాల్లో యువ చైతన్యం మద్యం మహమ్మారిపై ఉక్కుపాదం మోపుతోంది. మండలంలోని ఇస్తాళాపురం గ్రామంలో 2015 సెప్టెంబరు 21 నుంచి మద్యపాన నిషేధం అమలులోకి వచ్చింది. తొమ్మిదేళ్లు పూర్తి చేసుకొని పదో సంవత్సరంలోకి అడుగిడింది. ఈ గ్రామంలోని మహసేన, యువ, వింగ్స్ తదితర యువజన సంఘాల యువకులు ఏళ్లతరబడి పట్టుదలతో కట్టడి చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నారు. ఇస్తళాపురం గ్రామం స్ఫూర్తితో ఇటీవల అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని గట్టికల్, పాతర్లపహాడ్ గ్రామాల్లో మద్యపానాన్ని నిషేధించాలంటూ తీర్మానాలు చేశారు. ఆ తీర్మానం గట్టికల్‌లో ఈ నెల 14 నుంచి, పాతర్లపహాడ్‌లో 16 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఉద్యమంలో యువజన సంఘాలు అఖిలపక్ష పార్టీలు, అధికారులకు,



పోలీసులకు పూర్తి సహకారం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజా చైతన్యం కోసం ద్విచక్ర వాహన ర్యాలీలు తీశారు. ప్రతి గొలుసు దుకాణానికి వెళ్లి అవగాహన కల్పించి మూసి వేయించారు. గట్టికల్‌లో జైభారత్, సర్దార్, అరుంధతి, కంఠమహేశ్వర, లెనిన్, సర్వోత్తమ్, చైతన్య జ్యోతి, గోల్డెన్‌స్టార్, బంగారుగడ్డ యువజన సంఘాల సభ్యులు ఉద్యమంలో పాలుపంచుకున్నారు. పాతర్లపహాడ్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ యంగ్‌స్టార్ యువజన సంఘం, గోల్డెన్‌స్టార్, కౌండిన్య, నవోదయ యువజన సంఘం యువకులు అఖిలపక్ష నాయకులతో కలిసి గ్రామస్థులను చైతన్యపరిచారు. మండలంలో ముక్కుడుదేవులపల్లి, తుమ్మలపెన్‌పహాడ్‌లోనూ యువజన సంఘాల ప్రతినిధులు గొలుసు దుకాణాలను మూసి వేయించేందుకు గ్రామపెద్దలతో చర్చలు జరుపుతున్నారు.

# పల్లెల్లో దళారులు, దడువాయిల దందామోసపోతున్న పత్తి రైతులు



**ఆత్మకూర్,తెలంగాణ దిశ:**ఆత్మకూర్(ఎస్)లో తప్పుడు తూకాల వ్యవహారంపై దళారులను నిలదీస్తున్న రైతులు ఇటీవల చివ్వెంల మండలానికి చెందిన ఓ వ్యక్తి, మరో దళారి కలిసి మూసీ ప్రాంతంలోని ఇటుకపహాడ్‌లో పత్తిని కొనుగోలు చేస్తుండగా తూకంలో తేడాలు రావడంతో రైతులు గొడవకు దిగారు. ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన ఓ పత్తి వ్యాపారి చివ్వెంల మండలం గుంజలూరులో ముగ్గురు రైతుల వద్ద పత్తి కొనుగోలు చేశారు. ఒకసారి 74 కిలోలు తూకం వచ్చిన పత్తి బస్తాను అనుమానంతో రెండోసారి తూకం వేస్తే 81కిలోలకు పెరిగింది. ఏడు కిలోలు తేడా రావడంతో రైతులు ఆగ్రహించారు. కాంటాలను నిలిపేశారు. ఒక్క రోజులో వంద క్వింటాళ్ల పత్తి కాంటా వేస్తే అందులో తప్పుడు తూకం ద్వారా 10 నుంచి 15 క్వింటాళ్ల వరకు కొన్నవారికి మిగలాలి.' ఇదీ పల్లెల్లో పత్తి కొనుగోలుకు దళారులు అనుసరిస్తున్న విధానం. ఈ మోసంలో తూకం వేసిన దడువాయి రోజూ రూ.5 వేల నుంచి 10 వేల వరకు దక్కితే, లక్షల రూపాయలు దళారుల జేబుల్లోకి వెళ్తున్నాయి. రోజూ ఇదే దందా.. ఇదే మోసం. పర్యవేక్షణ చేపట్టి అడ్డుకునే వారు లేరు. గ్రామాల్లో పత్తి కొంటామంటూ వచ్చే వ్యాపారులు ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతులు నిలువునా ముంచుతున్నారు. ఏళ్లకొద్దీ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో తప్పుడు కాంటాలతో పత్తి వ్యాపారం మోసం చేస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరుకాయలుగా విస్తరించుకుంటున్నారు. ముఖ్యంగా తూకంలో మోసం చేసి క్వింటాకు పది కిలోల వరకు రైతుకు తక్కువగా చూపిస్తున్నారు. దళారుల మోసాల కారణంగా రైతులు అప్పులపాలవుతున్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈ రెండేళ్లుగా పత్తి వ్యాపారంలో దళారులు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారు. తమకు నమ్మకమైన దడవాయిలను పెట్టుకొని గ్రామగ్రామాన బేరం చేస్తూ కొండి కాంటాలను ఉపయోగిస్తూ కర్షకులను నట్టేట ముంచుతున్నారు. కొండి కాంటాల వల్ల క్వింటాకు ఐదు నుంచి పది కిలోల వరకు రైతుకు తక్కువ తూకం చూపిస్తారు. ఆత్మకూర్(ఎస్) మండలకేంద్రంలో ఆదివారం రెండు వర్గాలుగా మారిన పత్తి దళారులు గ్రామ పంచాయతీలో గొడవ పడ్డారు. గమనించిన స్థానిక రైతులు వారికి ఎదురు తిరిగి కాంటాలలో చేస్తున్న మోసాలపై నిలదీశారు. ఏటా పత్తి దళారుల చేతుల్లో పడి వేలాది మంది రైతులు రూ.లక్షల్లో నష్టపోతున్నారు.

# టోకెన్ ఉంటేనే కొనుగోళ్లు..!

**నల్గొండ,తెలంగాణ దిశ:**యాదాద్రి భువనగిరి జిల్లాల వ్యాప్తంగా 2024–25 వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారం భమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాలమేరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వాటిల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం తనిఖీలు చేపడుతోంది. పర్యవేక్షణకు మండల స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు చేశారు. అవకతవకల నివారణకు గతంలో మాదిరిగానే ఈసారి కూడా టోకెన్ల విధానం అమలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 907 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 10.42 మెట్రిక్ ట న్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేసి సన్న, దొడ్డు రకం వడ్లను వేర్వేరుగా కొనడానికి కేంద్రాలు ఏర్పాటు చేశారు. టోకెన్ విధానం లేనప్పుడు కేంద్రం నిర్వాహకులు అవకతవకలకు పాల్పడేవారు. నగదు ముట్టజెప్పిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేశారు.మిల్లర్లు ఆధాన్యానికి కోత విధించేవారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే వారు. ఇతర గ్రామాల ధాన్యాన్ని, దళారుల సరకునూ ఆయా నిర్వాహ కులు కొనుగోలు చేసేవారు. దీంతో కేంద్రాల వద్ద పడిగాపులు పడు తున్న రైతులు ఇబ్బందులు పడాల్సిన వచ్చేది.



కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందనే ఆరోపణలు రావడంతో రెండేళ్ల క్రితం టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టారు.అవకతవకలకు తావు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ధాన్యం పోసిన సమయంలో నిర్వాహకులు రైతు పేరు, వివరాలు నమోదు చేసుకుంటారు. మండల వ్యవసాయ అధికారులు ధాన్యం తేమ శాతం పరిశీలిస్తారు. 17 శాతం తేమ వచ్చినసంబంధిత రైతుకు టోకెన్ అందిస్తారు. దాని ప్రకారం ధాన్యా న్ని బస్తాల్లో ఎప్పుడు నిం పుతారు, మిల్లుకు ఎప్పుడు తరలిస్తారో.. చెబుతారు.

# పరికరాల కొరత.. సాగని విద్యుదీకరణ



**నల్గొండ,తెలంగాణ దిశ:** దిమ్మె నిర్మించినా ఏర్పాటు చేయని విద్యుత్తు నియంత్రిక పెరుగుతున్న విద్యుత్తు సర్వీసులకు అనుగుణంగా చేపడుతున్న విద్యుదీకరణ పనులకు బ్రేకులు పడుతున్నాయి. సంస్థలో పరికరాల కొరత వేధిస్తోంది. వానాకాలం పంటల నూర్పిడి పూర్తి కానుండటంతో నిలిచిన, కొత్తగా చేపట్టాల్సిన పనులు ప్రారంభించేందుకు గుత్తేదారులు ముందుకు వస్తున్నా.. విద్యుదీకరణ పనులకు కావాల్సిన ప్రధాన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. దీంతో రైతులు, వినియోగదారు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక చోట కాకుండా దాని పరిధిలోని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేలకు పైగా ఉచిత వ్యవసాయ బోరుబావుల సర్వీసులను ఇటీవల విడుదల చేసింది. వాటికి కరెంటు సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుదీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. చాలా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రైతులు సొంత ఖర్చులతో దిమ్మెలు నిర్మించుకుని పరికరాల కోసం ఎదురు చూస్తున్నారు. లోవోల్టేజీ ఉన్న ప్రాంతాల్లో టీఎస్డీ స్కీం ద్వారా నియంత్రికల సామర్థ్యం పెంచాల్సి ఉంది. రైతులు విద్యుత్తు నియంత్రికల కోసం డీడీలు చెల్లించినా.. మంజూరైన స్తంభాలు, తీగ, ఏబీ స్విచ్‌లు, హెడ్జ్ ఫ్యూజుల కాసారాలు, క్లాంపులు వంటి సామగ్రి నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం అధికారులు అందించలేకపోతున్నారు. నియంత్రికల వద్ద కరెంటు సరఫరాను నియంత్రిం చడంలో కీలకమైన ఏబీ స్విచ్‌ల కొరత ఎప్పటి నుంచో వేధిస్తోం ది. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే విద్యుత్తు ఉపకేంద్రాల్లో కరెంటు సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఒక చోట కాకుండా దాని పరిధిలోని గ్రామాల్లో సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేలకు పైగా ఉచిత వ్యవసాయ బోరుబావుల సర్వీసులను ఇటీవల విడుదల చేసింది. వాటికి కరెంటు సరఫరా చేసేందుకు అవసరమైన విద్యుదీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. చాలా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు రైతులు సొంత ఖర్చులతో దిమ్మెలు నిర్మించుకుని పరికరాల కోసం ఎదురు చూస్తున్నారు. లోవోల్టేజీ ఉన్న ప్రాంతాల్లో టీఎస్డీ స్కీం ద్వారానియంత్రికల సామర్థ్యం పెంచాల్సి ఉంది. అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ నియంత్రికల కొరతతో పనుల్లో జాప్యం నెలకొంటుంది. దేవరకొండ, నల్గొండ, ఆలేరు, మునుగోడు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున పనులు చేపట్టాల్సి ఉండగా.. పరికరాల కొరతతో అవాంతరాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, యాదాద్రి భువనగిరి సర్కిళ్ల పరిధిలో సుమారు 1050కి పైగా విద్యుత్తు నియంత్రికలు, 1125కిపైగా ఏబీ స్విచ్‌ల కొరత నెలకొంది. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా విద్యుత్తు శాఖలపై సమీక్ష నిర్వహించారు. పరికరాల కొరతను అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో పాటు సీఎండీతో చర్చించినట్లు తెలిసింది. మంత్రి కోమటిరెడ్డిచొరవతో 250 వరకు నియంత్రికలు అందజేస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఈ మేరకు ఇటీవల వంద ట్రాన్స్‌ఫార్మర్లు నల్గొండ జిల్లాకు చేరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇంకా 900లకు పైగా విద్యుత్తు నియంత్రికలు తక్షణం అవసరం ఉంది. వెంకటేశ్వర్లు, ఎస్ఈ, విద్యుత్తు సంస్థ నల్గొండ సర్కిల్ కొత్తగా బాధ్యతలు స్వీకరించాను. పూర్తి వివరాలు తెలుసుకుంటాం.

# ఉపాధి ప్రణాళికలు షురూ..!



**భువనగిరి,తెలంగాణ దిశ:**ఉపాధిహామీ పథకం గ్రామీణ కూలీలకు కొన్నేళ్లుగాచేతినిండా పని కల్పిస్తుంది. ఈమేరకు అధికార యంత్రాంగం ప్రతిఏటా నూతన పనుల గుర్తింపు ప్రక్రియ చేపట్టి పరిపాలన ఆమోదానికి ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. ముఖ్యంగా వలసల నివారణకు ఉన్న గ్రామాల్లోనే పని కల్పించేందుకు అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిరుపేదలకు బాసటగా నిలుస్తుంది. పథకం ద్వారా సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతివనాలు, నర్సరీలు, వనమహోత్సవం, పల్లె క్రీడా మైదానాలు వంటి పనులు, చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు, వ్యవసాయ బావులకు రహదారి నిర్మాణాలు, కట్టుకాల్వల పనులను చేపట్టారు. ఈ సారి భూగర్భజలాలు పెంచేలా నీటి నిల్వ గుంతలు, పంట కాల్వలు, మట్టి దారులు, కందకాల తవ్వకాలు, పశువుల పాకల నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లుగా సంబంధిత శాఖల అధికారులు అంటున్నారు. పథకంలో భాగస్వాములైన కూలీలందరికీ ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందుకు పనులు గుర్తించడంతో పాటు ప్రజల అంగీకారం తప్పనిసరి కావడంతో ఇప్పటి నుంచే ప్రక్రియ చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పనులకయ్యే ఖర్చు వివరాలు తయారుచేసి పంపించాల్సి ఉంటుంది.ఎంచేలా నీటి నిల్వ గుంతలు, పంట కాల్వలు, మట్టి దారులు, కందకాల తవ్వకాలు, పశువుల పాకల నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లుగా సంబంధిత శాఖల అధికారులు అంటున్నారు. పథకంలో భాగస్వాములైన కూలీలందరికీ ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆ వెంటనే తీర్మానాలను ఉపాధిహామీ వెబ్‌సైట్‌లో పొందు పరిచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరం (2025–26)లో చేపట్టే పనులను ఇప్పటి నుంచే గుర్తించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాల్లోని 1740 గ్రామ పంచాయతీలలో ఈ నెలాఖరు లోపు గ్రామసభలు పూర్తి చేసి, నవంబరులో మండలాల వారీగా ప్రణాళిక తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తారు. వాటిని క్రోడీకరించి రాష్ట్రస్థాయిలో ఆమోదానికి పంపాల్సి ఉంటుంది. పరిపాలన ఆమోదం వెంటనే గ్రామాల్లో సదరు పనులను ఉపాధికూలీల ద్వారా చేపట్టనున్నారు. 2025–26 సంవత్సరానికి సంబంధించి చేపట్టాల్సిన పనుల తీరుపై ప్రణాళికల రూపకల్పనకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా గ్రామీణాభి వృద్ధి శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల సమ్మతితో పనులు గుర్తించే పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ విషయమై గాంధీ జయంతి రోజు నుంచి ఈ గ్రామసభల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ నెలాఖరు వరకు పనుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. ఈసారి భూగర్భ జల వనరుల అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది.

# కొలోస్ట్రమ్.. గొప్ప ఫుడ్ సప్లిమెంట్!

కొలోస్ట్రమ్ పేరు మనకు అంతగా పరిచయం లేకపోవచ్చు. కానీ, ఆవు ముర్రుపాలు లేదా జున్నుపాలనే ఇంగ్లిష్‌లో కొలోస్ట్రమ్ అంటారు. దూడకు జన్మనిచ్చిన తర్వాత ఆవు పొదుగు నుంచి కొన్ని రోజులపాటు విడుదలయ్యే ముర్రుపాలను 'ద్రవరూప బంగారం' (లిక్విడ్ గోల్డ్)గా భావిస్తారు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటిబాడీస్ పుష్కలంగా ఉండే ఆవు ముర్రుపాలు మన శరీర కణాల మరమ్మతు, గాయాలు మాన్పడం, రోగ నిరోధక వ్యవస్థ, పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముర్రుపాలను భారతదేశంలో వేల సంవత్సరాల కిందటే ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించారు. వీటిపై శాస్త్రీయ అధ్యయనం 1799లో క్రిస్టఫ్ విల్‌హెల్మ్ హూఫ్‌లాండ్ నిర్వహించాడు. మన ఆరోగ్యానికి అండగా నిలిచే ఆవు ముర్రుపాలు ఇప్పుడు పొడి, ట్యాబ్లెట్ల రూపంలో సప్లిమెంట్లుగా దొరుకుతున్నాయి. వీటి మేలు గురించి తెలుసుకుందాం.

అథ్లెట్ల ప్రదర్శన మెరుగుపడటానికి, వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి కొలోస్ట్రమ్ సాయపడుతుంది. కొలోస్ట్రమ్‌లో ఇమ్యునోగ్లోబ్యులిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థకు గొప్పశక్తినిస్తాయి. దీంతో మనం ఇన్ఫెక్షన్ల బారినపడే ముప్పు తగ్గుతుంది. రోజుకు ఒకటి చొప్పున కొలోస్ట్రమ్ సప్లిమెంట్ తీసుకునే 79 శాతం మంది లాలాజలంలో యాంటి బాడీస్ మోతాదు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. అలా ఈ సప్లిమెంట్లు మన శ్వాసనాళాన్ని ఇన్ఫెక్షన్ల బారినపడకుండా నివారిస్తాయట. అంతేకాదు.. కొలోస్ట్రమ్‌లో లాక్టోఫెరిన్, లైసోజైమ్ అనే యాంటిమై క్రోబియల్ (సూక్ష్మజీవి నిరోధక) ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి మనకు రక్షణను ఇస్తాయి. అయితే కొలోస్ట్రమ్ సప్లిమెంట్లను పాలంటే అలర్జీ ఉన్నవాళు కొంచెం ఆలోచించి తీసుకోవాల్సి ఉంటుంది. పైగా వీటికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) నుంచి అనుమతులు కూడా రాలేదు. ఇక ఈ సప్లిమెంట్లు మోతాదు మించితే కడుపు ఉబ్బరం, డయేరియా లాంటి జీర్ణ సమ స్యలు తలెత్తుతాయి.

# నిఘా నేత్రాలకు మసక

**కొత్తగూడెం,తెలంగాణ దిశ:** ఒక్కసీసీ (క్లోజ్డ్‌సర్క్యూట్) కెమెరా వంద మంది కానిస్టేబుళ్లతో సమానం'..తరచూ సమీక్షలు, సమావేశాల్లో పోలీసు అధికారులు చెప్పేమాట ఇది. కానీ, చాలాచోట్ల నిఘా నేత్రాలు మసకబారుతున్నాయి. ముఖ్యంగా పట్టణాల్లోని కూడళ్లలో. భారీ వర్షాలతో పాటు వానరాల చేష్టలతో పలుచోట్ల సీసీ కెమెరాలు దెబ్బతిన్నాయి. కేబుల్స్ వ్యవస్థ పనిచేయకుండా పోయింది. వాటిని పర్యవేక్షించే వ్యవస్థ సైతం సరిగా లేదు. ఫలితంగా నేర పరిశోధన, ఆధారాల సేకరణకు కూడా వీల్లేకుండా పోతోంది. ఓ వైపు కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజెప్పే అధికారులు.. ఇప్పుడు అందుబాటులో ఉన్నవాటి నిర్వహణను పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని ప్రధానమైన కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు పురపాలకాల్లో 'ఈనాడు–పరిశీలన' చేపట్టింది. అక్కడి పరిస్థితులు ఇలా ఉన్నాయి. ఇక్కడ మొత్తం 72 సీసీ కెమెరాలున్నాయి. చెరువుకట్ట ఏరియా, గోవింద్ సెంటర్, కొత్త బస్టాండ్, బుగ్గవాగు, పాతబస్టాండ్, జగదాంబ సెంటర్, సుభాష్‌నగర్ సహా అన్ని ప్రధాన కూళ్లలో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం పలు చోట్ల బాగానే పనిచేస్తున్నాయని అంచనా వేస్తున్నా.. ఇటీవల వర్షాల కారణంగా కేబుల్స్ దెబ్బతినడంతో 20కి పైగా మరమ్మతులకు గురైనట్లు పరిశీలనలో తేలింది. కాలనీలు, వ్యాపార సముదాయాల్లో నిఘా నేత్రాల ఏర్పాటు ఆవశ్యకతపై సీఐ సత్యనారాయణ 'మేముసైతం'లో భాగంగా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో నిఘా నేత్రాలు కీలకంగా మారాయి. ఒకటో పట్టణ ఠాణా పరిధిలో 38కి గాను 8, రెండో పట్టణ ఠాణా పరిధిలో 23కి 6, మూడో పట్టణ ఠాణా పరిధిలో 64కి గాను 21 వరకు పనిచేయడం లేదు. ప్రధాన వీధులు, కూడళ్లలో దాదాపు 60 వరకు సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో సుమారు 24 మాత్రమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. మిగతా చోట్ల సాంకేతిక కారణాలు, వర్షాల కారణంగా మరమ్మతులకు గురయ్యాయి. వాటికి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని పాల్వంచ పట్టణ



పోలీసు అధికారులుపేర్కొన్నారు. నిత్యం రద్దీగా ఉండే కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన నాలుగింటిలో కేవలం రెండు సీసీ కెమెరాలే సరిగా పనిచేస్తున్నాయి. పోలీసు శాఖ స్వయంగా ఏర్పాటు చేసిన వాటిల్లో పలు నిఘా నేత్రాలు సాంకేతిక సమస్యలు, కేబుల్ వ్యవస్థ దెబ్బతిని సరిగా పనిచేయడం లేదు. వీటికి సత్వరం మరమ్మతులు చేయకపోతే నేర పరిశోధనకూ ఆటంకాలుగా తప్పేలా లేవు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం పట్టణం పోలీసులు యోచిస్తున్నట్లు సీసీ కెమెరాల వ్యవస్థ నిర్వహణను ఏదైనా ఏజెన్సీకి అప్పగించడం శ్రేయస్కరమనే అభిప్రాయం పురవాసుల్లో వ్యక్తమవుతోంది. కొత్తగూడెం పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, మరమ్మతుల నిర్వహణకు సంబంధించి నిధులు కేటాయించాలని పురపాలక కమిషనర్‌ను ఇటీవల కోరాం. దీంతో వారు స్పందించి రూ.6 లక్షల నిధులు కేటాయిస్తామని చెప్పారు. దీంతో పాటు నిఘా నేత్రాల నిర్వహణ బాధ్యతలను గుర్తింపు పొందిన అధీకృత ఏజెన్సీకి అప్పగించాలనే యోచనలో ఉన్నాం. తద్వారా అవి నిరంతరం పనిచేసేలా చూస్తాం. 'మేముసైతం' కార్యక్రమంలో ప్రజా భాగస్వామ్యాన్ని సైతం కోరుతున్నాం. దుకాణ సముదాయాలు, కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే భద్రత ఉంటుందనేది మా సూచన.

# అలంకారప్రాయంగా బస్తీ దవాఖానా?

**వేములవాడ,తెలంగాణ దిశ:**పేద ప్రజలకు వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానా అలంకారప్రా యంగా మారింది. వేములవాడలోని రాజన్న దర్శనానికి వచ్చే భక్తులతో పాటు జాత్రగౌండ్ ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏడాదిన్నర క్రితం ఆలయ లక్ష్మీగణపతి కాంప్లెక్స్‌లో దీనిని ఏర్పాటు చేశారు. అన్ని వసతులు కల్పించి రెండు పడకలతో ప్రారంభించారు. ఇందులో ఒక వైద్యుడు, స్టాఫ్‌నర్స్, హెల్పర్‌ను నియమించారు. ఆసుపత్రి ఏర్పాటు చేసినప్పటి నుంచి నామమాత్రంగానే రోగులు వస్తున్నారు. స్థానికులు మాత్రం రక్తపోటు, మధుమేహం, దగ్గు వంటి వాటికి మందుల కోసం వస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులే తక్కువగా ఉంటే మందులు కూడా అరకొరగానే సరఫరా అవుతున్నాయి. మందుల కోసం ఇండెంట్ పెట్టినప్పటికీ ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉంది. ఒక వేళ వచ్చినా పూర్తి స్థాయిలో రావడం లేదు. ఆరు నెలల నుంచి అరకొరగానే మందులు వస్తున్నట్లు చెబుతున్నారు. ఆసుపత్రి ముందు భక్తులు, ఇతరులు వాహనాలు నిలుపుతున్నారు. దీనికి ఇరువైపులా రహదారులను ఆక్రమించి డబ్బాలు ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారు. వారంలో ఈ రోజుల్లోనే... వారంలో





శనివారం ఆసుపత్రికి సెలవు. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యుడు, సిబ్బంది అందుబాటులో ఉంటారు. మిగతా రోజుల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంటుంది. రాజన్న ఆలయానికి రాత్రింబళ్లు భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా ఆదివారం సాయంత్రం వేములవాడకు వచ్చినవారు ఇక్కడ వసతి గదుల్లో బస చేసి సోమవారం స్వామివారిని దర్శించుకుంటారు. రాత్రి వేళ ఏదేని వైద్య సహాయం అవసరమైతే భక్తులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 24గంటలూ వైద్య సేవలుప్రభుత్వం చర్యలు తీసుకుని వైద్య సేవలను మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉంది.

# సామర్లకోట దగ్గర ఆర్వోబీ...

**రాజమండ్రి,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేలు, నేషనల్ హైవేలు, బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లై ఓవర్లపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కీలకమైన ఆర్వోబీకి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇకపై గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పని లేకుండా.. సామర్లకోట రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు తెర పడనుంది. రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)కి కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు భూ సేకరణతో పాటుగా పలు ఇతర అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టారు.ప్రతి రోజూ రాజమహేంద్రవరం, కాకినాడ మార్గాల నుంచి వచ్చే వాహనాలు సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇన్ని రోజులు ఈ రాకపోకలు సాగించడానికి కష్టాలుపడ్డారు.. ఆర్వోబీ రావడంతో వాహనదారులకు విముక్తి కల్పించడానికి ఆర్వోబీ నిర్మించేందుకు కేంద్రం ఓకే చెప్పింది. గతంలోనే రైల్వే గేటు దగ్గర బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులు కేంద్రాన్ని కోరారు, ప్రతిపాదనలు కూడా పంపారు. కాకినాడ జనసేన పార్టీ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సామర్లకోట ఆర్వోబీ గురించి చర్యలు తీసుకోవాలని ఇటీవల కోరడంతో రైల్వే శాఖ నుంచి సానుకూలత వచ్చింది.ఈ ఆర్వోబీ అ ందుబాటులోకి వస్తే.. రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు చెక్ పడుతుందంటున్నారు. ఈ మేరకు ఆర్వోబీ నిర్మించడానికి స్థల సేకరణ చేయాలని, పనులకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించా లని రైల్వే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. 'గేటు సకాలం లో పడకపోవడం వల్ల సిగ్నల్ వ్యవస్థకు ఇబ్బంది కలిగేది.. ఫలితంగా రైళ్ల రాకపోకలకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేవి. త్వరలో నిర్మించే ఆర్వోబీతోఈఇబ్బందులు తొలగుతాయని' అన్నారు. ఈ ఆర్వోబీ పూర్తి చేస్తే వాహనదారుల కష్టాలు తొలగి పోతాయంటున్నారు.

# ఎండమావి..!



భారతీయ యువత కలలసౌధంగా ఊహించుకున్న అమెరికా ఓ ఎండమావిగా తయారైంది. అమెరికా ఫస్ట్ నినాదంతో రెండోసారి అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆ దేశ చరిత్రలోనే అతి పెద్ద బహిష్కరణల పర్వం మొదలైంది. అక్కడ తగిన పత్రాలు లేకుండా ఉన్న విదేశీయులలో 7.25 లక్షల మంది భారతీయులున్నారని, వారిలో 17,940 మందిని పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే చిన్నారులు, మహిళలుసహా వందలమంది అమానవీయ పరిస్థితుల్లో కాళ్లకు, చేతులకు సంకెళ్లతో ఇండియా చేరుకున్నారు.
మన దేశం నుంచి అమెరికా వెళ్తున్న వారిలో అత్యధికులు అత్యున్నత నైపుణ్యం కలిగిన వారు. హెచ్1 బి వీసా కలిగిన వారిలో 2000 సంవత్సరం నాటికి 57 శాతం గ్రాడ్యుయేట్లు ఉంటే 2021 నాటికి 34 శాతానికి తగ్గింది. అదే సమయంలో పోస్టుగ్రాడ్యుయేట్ల సంఖ్య 31 శాతం నుంచి 57 శాతానికి పెరిగింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ సిఇఒలు సుందర్ పిచారు, సత్యా నాదెళ్ల లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో భారతీయ యువత తమ కలలను నెరవేర్చుకునేందుకు అమెరికా ఇతర పశ్చిమ దేశాలకు వెళ్లాలనుకుంటున్నారు. వారిలో అత్యధికులు మధ్యతరగతి వారే. మన దేశంలోనే తగిన అవకాశాలున్నాయనే భరోసా ఇవ్వడంలో మన పాలకులు వైఫల్యమవుతూనే ఉన్నారు. అందువల్లే ప్రధాని నరేంద్రమోడీ సొంత రాష్ట్రం, ఆర్థికంగా ఎదిగిన గుజరాత్ నుంచి, భారతదేశ ఆహారపు గిన్నెగా ప్రసిద్ధి చెందిన పంజాబ్ నుంచి వచ్చిన వారు సైతం ట్రంప్ అమానవీయ 'సత్కారాన్ని' పొందాల్సి వచ్చింది. తమ దేశంలోకి తగిన పత్రాలు లేకుండా ప్రవేశించిన వారిని వెనక్కి పంపే హక్కు ఆయా దేశాలకు ఉంటుంది. యుద్ధ నేరస్తులను సైతం చేతికి బేడీలు వేసి పంపకూడదని ఐరాస నిబంధనలు చెబుతున్నాయి. వాటన్నింటిని కాలరాసి, యుద్ధ నేరస్తుల్లా సైనిక విమానాల్లో పంపడంపై కొలంబియా, మెక్సికో లాంటి చిన్నదేశాలు సైతం ప్రశ్నించి, నిలదీసినా ట్రంప్‌తో సమావేశంలో నోరుమెదిపేందుకు 56 ఇంచ్‌ల ఛాతీ ఉన్న, ప్రపంచలోనే అత్యధిక జనాభా ఉన్న మన దేశానికి ప్రధాని సాహసించలేదు. మతం పేరుతోనూ, జాతి పేరుతోనూ గంభీరోపన్యాసాలిచ్చే, రెచ్చగొట్టే సంఘీయుల గొంతూ పెగల్లేదు. వృత్తి నిపుణులకిచ్చే హెచ్1 బి వీసాలు, విద్యార్థుల వీసాలను సైతం కుదించడంతో నష్టపోయే వారిలో అత్యధికులు భారతీయ యువతే. పాలస్తీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతు విప్పినందుకు తప్పుడు ఆరోపణలతో 120 వీసా రద్దు చేసి, ఇమ్మిగ్రేషనల్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) అధికారులు అపార్ట్‌మెంట్‌కు పదేపదే వెళ్లడం, అంతకుముందే అదే వర్సిటీ విద్యార్థి మహ్మద్ ఖలీల్ అదృశ్యం కావడంతో భయపడి భారతీయ పిహెచ్‌డి విద్యార్థిని, కొలంబియా వర్సిటీలో టీచింగ్ అసిస్టెంట్ రంజన్ శ్రీనివాసన్ కెనడా పారిపోయారు. తప్పు చేసినందుకు కాదని, వాక్ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకున్నందుకు తన భవిష్యత్‌ను అమెరికా తలకిందులు చేసిందన్న ఆమెకు భరోసా ఇచ్చే సత్తా మన పాలకులకుందా? మన దేశంలో పరిస్థితి చూస్తే నిరుద్యోగ మహమ్మారి రోజురోజుకూ విజృంభిస్తోంది. నయా ఉదారవాద విధానాలతో నానాటికీ ప్రభుత్వ కొలువులు కనుమరుగవుతున్నాయి. గౌరవ ప్రదమైన ఉద్యోగం, స్థిరత్వం, ఆర్థిక భద్రత కోసం తాపత్రయపడుతున్న మధ్యతరగతి అమెరికా లాంటి దేశాల వైపు చూస్తోంది. బైడెన్ హయాంలో కూడా గత ఏడాది 1100 మంది భారతీయులను తగిన పత్రాలు లేవంటూ వెనక్కి పంపడంతోపాటు లక్షా 70 వేల మందిని నిర్బంధించింది. కానీ, యుద్ధ నేరస్తుల్లా వ్యవహరించలేదు. ఇక దశాబ్దాల క్రితం వెళ్లి అక్కడున్న వారు సైతం ట్రంప్, ఆయన మంత్రుల ప్రకటనలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. నిబంధనలు ఏవిధంగా మార్చేస్తారో, వెనక్కి పంపిస్తారేమోనన్న ఆందోళనలో గడుపుతున్నారు. జాత్యహంకారంతో ఏ క్షణంలో ఎవరు తుపాకీతో కాల్చేస్తారో తెలీని పరిస్థితీ ఉంది. అత్యధిక పనిగంటలు, కనీస సదుపాయాలు లేకుండా పనిచేసే వారూ అధికంగానే ఉన్నారు. సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లడాన్ని సమర్థించనక్కరలేదు. కానీ, ప్రజాస్వామ్య దేశంగా నిత్యం గొప్పలు చెప్పుకునే అగ్రరాజ్యం అమెరికా అహంకారంతో మన పౌరుల పట్ల వ్యవహరించిన దుర్మార్గాన్ని నిలదీయొద్దా? ఇప్పటికైనా ఈ అన్యాయంపై మౌనం వీడాలి.
దౌత్యం అంటే అడుగులకు మడుగులొత్తడం కాదన్న వాస్తవాన్ని ఆచరణలో పెట్టాల్సిందే! అదే సమయంలో సుదీర్ఘ లక్ష్యాల పేరుతో కలల ప్రపంచాన్ని చూపడం మాని వాస్తవంలో సమస్త మానవ సౌభాగ్యానికి చేయాల్సింది చేయాలి. కార్పొరేట్లకు బ్యాంకుల నుంచి దోచిపెట్టిన రూ.16 లక్షల కోట్లను సక్రమంగా వెచ్చించి వుంటే ఎంతమంది భారతీయులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలిగి ఉండేదో, ఎంతమంది గౌరవ ప్రదంగా బతికేవారో ఆలోచించాలి. ఎండమావుల వెంబడిపోయే దుస్థితి లేకుండా చేయాల్సింది పాలకులే! ఆ విధంగా ఒత్తిడి పెంచాల్సిన బాధ్యత అందరిదీ!

# డిఎస్‌సి మరింత జాప్యం!




## ఖాళీల భర్తీకి ఎస్‌సి వర్గీకరణతో లింకు - నిరుద్యోగుల్లో ఆందోళన..!

**అమరావతి,తెలంగాణ దిశ:** రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కూడా మరింత జాప్యం కానుందని సమాచారం. ఎస్‌సి వర్గీకరణతో ఖాళీల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వంలింకు పెట్టడమేదీనికి కారణం. అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ పరిణామంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో మెగా డిఎస్‌సి పైనే తొలి సంతకం చేస్తానని నిరుద్యోగులకు హామీ ఇచ్చిన చంద్రబాబు, ఇప్పటి వరకు కేవలం సంతకాన్ని మాత్రం చేసిన సంగతి తెలిసింది. కానీ, ఆ తరువాత ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు. మరోవైపు పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 16 వేలకు కుదించారు. నేడో రేపో నోటిఫికేషన్ వస్తుందంటూ ప్రభుత్వంలోని కీలక నేతలు ప్రకటనలు చేశారు. దీంతో నోటిఫికేషన్ ఖాయమని నిరుద్యోగులు భావించారు. ఈ దశలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలపై అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఏక సభ్య కమిషన్ నివేదికను కేంద్ర ఎస్సి కమీషన్‌కు పంపుతామ అక్కడి నుండి అనుమతి వచ్చిన తరువాత వర్గీకరణ చేస్తామని వివరిస్తోంది. మరోవైపు వర్గీకరణ విషయం తేలిన తరువాతే డిఎస్సి, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియ అంతా ఇప్పటికిప్పుడు పూర్తి కాదన్న అభిప్రాయం పరిశీలకుల్లోనూ, నిపుణుల్లోనూ వ్యక్తమవుతోంది. దీంతో డిఎస్‌సితో పాటు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కూడా వెనక్కిపోయినట్టేనని భావిస్తున్నారు.
వ్యూహం ప్రకారమేనా: రాష్ట్ర విభజన అనంతరం సుమారు 1.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. గత పదేళ్లలో వేలాదిగా ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్ట లేదు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తీసుకుని వారితో పని చేయించుకోవడంతోపాటు, ఉన్న శాశ్వత ఉద్యోగులపైనే పనిభారం పెంచుతోంది. ఖాళీలను భర్తీ చేసే విషయంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు సిద్ధంగా లేని ప్రభుత్వం తెరవెనుక ఉండి నడిపిస్తున్నదే ఈ కథ అనే ఆరోపణలు ఉన్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047లో సైతం ప్రభుత్వ యంత్రాంగంలో లేటరల్ రిక్రూట్‌మెంట్, అప్రెంటిస్ విధానం, ఎ.ఐ వినియోగం వంటివి ప్రముఖంగా ప్రస్తావించారు. దీనినిబట్టి లక్షలాది ఖాళీలను భర్తీ చేసే యోచన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని స్పష్టం అవుతోంది. నిరుద్యోగుల ఆగ్రహాన్ని పక్కదోవ పట్టించేందుకు ప్రభుత్వం రకరకాల దారులను అన్వేషిస్తోంది. అందులో భాగంగానే వర్గీకరణను కూడా ఒక సాకుగా వాడుకుంటోందన్న అభిప్రాయాలు బలంగా వినవస్తున్నాయి.
మరిన్ని చిక్కులు!: వర్గీకరణను 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రం యూనిట్‌గా తొలుత ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది.ఇందుకు చాలా సంఘాలు అభ్యంతరాలువ్యక్తం చేస్తున్నాయి.అదే విధంగా కమిషన్ నియామకం,కేవలం వంద రోజుల్లోనే నివేదిక కోరడం వంటి పలు అంశాలపైనా వివిధ వర్గాల నుంచి అభ్యంతరాలు ఉండటంతో ఈ అంశం ఇప్పటికిప్పు డు తేలే పరిస్థితి లేదు. వీరు న్యాయపరంగా ముందుకు వేళ్లే అలోచనలో ఉన్నారు. ఇదే జరిగితే మరిన్ని చిక్కులు ఎ దురుకా వచ్చు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్ల పేరుతో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఇప్పటికీ కొలిక్కి రాలేదు. ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే ఇప్పట్లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరిగే అవకాశం కనిపించడం లేదు.
ఇటీవల శాసన మండలిలోమంత్రి నారా లోకేష్ ఈ ఏడాదిగానే డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చి,ఉపాధ్యాయు ల భర్తీ ప్రక్రియ కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ హామీ కూడా తొలి సంతకం మాదిరిగానే అభాసుపాలయ్యే అవకాశం లేకపోలేదు.

# ముందుకు సాగని చనాక, సదర్మాట్ పనులు

**అదిలాబాద్,తెలంగాణ దిశ:**ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దులో ఉన్న పెన్ గంగా నదిపై బ్యారేజీని నిర్మించాలనే ఆలోచనతో గత ప్రభుత్వ హయాంలో 2016వ సంవత్సరంలో రూ.386 కోట్ల అంచనా వ్యయంతో కొరాట-చనాక బ్యారేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పదేండ్లుగా పనులు నెమ్మదిగా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయితే అదిలాబాద్ ఇంకా బోథ్ నియోజకవర్గాల్లో సుమారు 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని రైతులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ వారి ఆశలు అడిఆశలుగానే మిగిలిపోతున్నాయి. పదేండ్లు గడుస్తున్న పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. అధికారులు మాత్రం బ్యారేజీకు సంబంధించిన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరు కాగానే పనులను తిరిగి చేపడతాం అని స్పష్టం చేస్తున్నారు. చనాక బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ ఇంక సాగు నీటి కాలువల నిర్మాణం పనులు పెండింగ్ లోనే ఉన్నాయి. హత్తి ఘాట్ పంప్ హౌస్ పనులను పూర్తి చేసి వెట్ రన్ నిర్వహించినా కూడా ఇప్పటి దాకా ఆయకట్టుకు చుక్క నీరుపారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బ్యారేజీ నిర్మాణంపై దృష్టి పెడుతుందని భావించినప్పటికీ సంవత్సరం గడిచి పోయిందే తప్ప బ్యారేజీ కాలువల నిర్మాణపు పనులు ఎక్కడి కక్కడే నిలిచి పోతున్నాయి. ఈ పనులు పూర్తి కావాలంటే మరో రెండేండ్ల సమయం పట్టే విధంగా కనిపిస్తుంది. అది కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు అయితేనే. నిధులు లేవన్న కారణం తోనే పనులను చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనే మాట వినిపిస్తోంది.గడిచిన పదేండ్ల నుంచి పనులు నత్త నడకగా నడుస్తున్నాయే తప్ప వేగంగా ముందుకు సాగడం లేదు. ఇష్టారీతిన బ్యారెజి నిర్మాణ పనుల అంచనాల వ్యయం పెంచేయడం కారణంగా నిధులు విడుదల కాక పోవడంతో పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడుతుంది. నిర్మించిన పనుల వద్ద పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పోయి కనిపిస్తున్నాయి. మరో వైపు అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో పనుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే బ్యారేజీ నిర్మాణపు పనులు పెండింగ్ లోనే ఉండే అవకాశాలు లేక పోలేదు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం బ్యారేజీ నిర్మాణం పనుల వైపు దృష్టి సారించి మిగిలిపోయిన పనులను త్వరిత గతిన పూర్తి చేసి ఆయకట్టుకు సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.సదర్మాట్ బ్యారేజీ పనులు అంతే సంగతులు: 1892లో శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్ కంటే ముందు బ్రిటిష్ కాలంలో గోదావరి నదిపైన ఏర్పడిన సదర్మాట్.. ఆధునీకరణ పేరుతో చేపట్టినటువంటి పనులు సైతం కొనసాగుతున్నాయి. నిర్మల్ల జిల్లా మామడ మండలం పొనకల్ల గ్రామ సమీపంలోని గోదారి నదిపైన సదర్మాట్ స్టోరేజీ పెంపుదల పనులు 10ఏళ్లుగా పనులు నడుస్తూనే వున్నాయి.

# పవన్ డిఫెన్స్ లో పడిపోయారా?



**విజయవాడ,తెలంగాణ దిశ:**జనసేన అధినేత పవన్ కల్యాణ్ అధికారలోకి వచ్చిన తర్వాత మాత్రం తాను అనుకున్నది సాధించలేక పోతున్నారు. లక్ష్యకూడా ఎంత దూరంలో ఉందో తెలియదు. ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్‌ను చూడాలని కాపు సామాజికవర్గం, పవన్ అభిమాను లు బలంగా కోరుకున్నారు. కానీ పవన్ కల్యాణ్‌లో అటువంటి ఆలోచన లేకపోవడంపై వారిలోనే చర్చ జరుగుతుంది. తాము అనుకున్నది వేరని, ప్రతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమం త్రులు, మంత్రులు కాపు సామాజికవర్గానికి చెందిన వారుంటారని, ఇక పవన్ కల్యాణ్‌కు మద్దతిచ్చినందుకు ప్రత్యేకంగా సాధించింది ఏముందన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుంచి ఈ మధ్య కాలంలో బలంగా వినిపిస్తుంది. వైసీపీ విమర్శలు చేస్తూ కాలం గడిపేసే రోజులు పోయాయి. ఎందుకంటే జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల అమలుపై కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించకపోవడంతో పాటు టీడీపీకి బలమైన మద్దతుదారుగా మారడాన్ని కూడా జనసేన కార్యకర్తల నుంచి సామాజికవర్గం నేతలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాము ఊహించింది ఒకటి.. జరుగుతున్నదొకటిలా తయారయిందన్న నిరాశ నిస్పృహలు వారిలో కనిపిస్తున్నాయి. అయితే తాము ఏ మాత్రం దాచుకోకుండా తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా కుండబద్దలు కొట్టేస్తున్నారు. పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని చేసిన పవన్ కల్యాణ్ వ్యాఖ్యల దగ్గర నుంచి ఇటువంటి పరిస్థితి తలెత్తింది.ఇక కాపు, బలిజ సంక్షేమ సేన నేత హరిరామ జోగయ్య కూడా పవన్ కల్యాణ్ ను నేరుగా తప్పుపడుతూ బహిరంగ లేఖను రాస్తున్నారు. ఇది కొంత పవన్‌తో పాటు జనసేనకు కూడా ఇబ్బందికరంగా మారింది. రాజ ధాని నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్న ప్రభుత్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభివృద్ధిపై పవన్ కల్యాణ్ పెదవి విప్పకపోవడంపై జనసేన అధినేత ఇబ్బంది కరమైన పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని నిర్మాణం అనేది దశల వారీగా జరగాలని, అంతే తప్ప నిధులన్నీ అక్కడ వెచ్చించి మిగిలిన ప్రాంతాలకు, సంక్షేమ పథకాలను అందించకుండా ప్రజలను మోసం చేయడం కాదా? అని కాపు నేతలే ప్రశ్నిస్తున్నారు.వరసగా అగ్రనేతలు తప్పని కష్టాలు ఇరకాటంలో పెట్టేదే... ఇది కొంత పవన్ కల్యాణ్ ను ఇరకాటంలో పెట్టేదే. ఎందుకంటే పవన్ కల్యాణ్ పై ఎన్నికలకు ముందు వరకూ ఎన్నో హోప్స్ ఉన్నాయి. 2014 నుంచి ఆయన ప్రసంగాలు, ఆవేశపూరిత పంచ్ లు విని ఊగిపోయిన వారు నేడు జరుగుతున్న తీరు చూసి ఉసూరుమంటున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలోనే అర్థమవుతుంది. ఎఫెన్స్ లో ఉంటేనే పవన్ కల్యాణ్ ఇమేజ్ పెరుగుతుంది తప్పించి, డిఫెన్స్ లో ఉంటే ఖచ్చితంగా డ్యామేజీ అవ్వకతప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొత్తం మీద పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాతవేరే లెవెల్లో ఉంటుందని అంచనా వేసిన వారికి నేడు ఆయన నుంచి వస్తున్న స్పందన చూసి డల్ అయినట్లే కనిపిస్తుంది.

# నల్లమలలో యురేనియం తవ్వకాలు..

# అందోళనలో స్థానికులు


**నల్గొండ,తెలంగాణ దిశ:** పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మధ్య జరుగుతున్న ఒక కీలకమైన పోరాటంకు నల్లమల ప్రజలు సిద్ధమవుతున్నారు. తమ ఉనికి కే కాదు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెను ప్రమాదం పొంచివుందని స్పష్టం చేస్తున్నారు.నల్లమల అడవుల్లో యురేనియం నిల్వలు ఉన్నట్లు తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వం నిక్షేపాలను గుర్తించేందుకు అనుమతి ఇచ్చింది.నల్లమల అడవిలోని కుంచోని మూల నుంచి పదర వరకు మొదటి బ్లాక్లో 38 చదరపు కిలో మీటర్లు, పదర నుంచి ఉడిమిల్ల వరకు రెండో బ్లాకులో మరో 38 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నాలుగు వేల బోర్లు వేసి, నమూనాలు సేకరించేందుకు భారత అణుశక్తి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.
ఈ మేరకు అనుమతులు రావడంతో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ కు ఎగువభాగంలో అచ్చంపేట, అమ్రాబాద్ అటవీశాఖ అధికారులు,అణు సిబ్బంది కలిసి వారం రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రిల్లింగ్యంత్రాలు తీసుకు వచ్చేందుకు రూట్మ్యాప్ సిద్ధం చేశారు.నల్లమల అభయారణ్యం లో యురేనియం అన్వేషణ, వెలికితీత కు ప్రత్యేక హెలిక్యాప్టర్ లు రంగంలోకి దింపారు. సమీప గ్రామాల ప్రజలకు తెలియకుండానే ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఆలస్యంగా తెలుసుకున్న అ ప్రాంత ప్రజలు పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించొద్దంటు పోరాటానికి పిలుపు నివ్వడంతో యూరినియం నిక్షేపాల వెలికితీత అంశంకు తాత్కాలిక బ్రేక్ పడింది. నల్లమల అడవులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి తూర్పు కనుమల్లో భాగం. ఇక్కడ అరుదైన వృక్ష, జంతు జాతులు ఉన్నాయి. ఈ అడవుల్లో చెంచు గిరిజనులు నివసిస్తున్నారు.
ఈ అడవులు కృష్ణా నదికి నీటిని అందించే ప్రధాన వనరు. నాగార్జున సాగర్ డ్యామ్ కు ప్రధాన నీటి వనరు ఈ అడవులే. ఇక్కడ యురేనియం తవ్వకాలు జరిగితే, ఈ అడవులు, గిరిజనుల జీవనంకృష్ణా నదిపై ఆధారపడిన లక్షలాది మంది జీవితాలు ప్రవదలో పడతాయి." యురేనియం వెలికితీత ఈ ప్రాంత జీవ వైవిధ్యానికి, తెలుగు జాతికి, ప్రజల ఆరోగ్యంపై కూడా ఎన్నటికీ తీరని చేటు చేస్తుందని స్థానికుల అందోళన.

# విచ్చలవిడిగా వర్శిటీలకు అనుమతులు

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు మంత్రి నారా లోకేష్. ముఖ్యంగా విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు.
అదే సమయంలో అమరావతిలో డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. గత కొద్దిరోజులుగా యూనివర్సిటీల ఏర్పాటు విషయంలో జాప్యం జరుగుతూ వచ్చింది. అందుకే త్వరగా ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం
భావిస్తోంది.అమరావతి రాజధానినిర్మాణ పనులు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ప్రధాని మోదీ పనులు పునః ప్రారంభించనున్నారు. అదే సమయంలో ఇతర సంస్థల నిర్మాణం పై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అమరావతిలో డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.


# 2030 నాటికి మనిషిని మించిన మేధస్సు..

## మానవాళినే నాశనం చేయనున్న ఏఐ! 'గూగుల్ డీప్‌మైండ్' అంచనా



న్యూఢిల్లీ, : ఆధునిక సాంకేతికతల్లో ఒకటైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) శరవేగంగా పురోగమిస్తున్నది. భవిష్యత్తులో ఈ సాంకేతిక పరిజ్ఞానం మానవాళి మనుగడకే ప్రమాదకరంగా మారుతుందన్న భయాందోళనలు చాలా కాలం నుంచి వినిపిస్తున్నాయి. ఆ రోజులు త్వరలోనే రాబోతున్నట్టు తాజా పరిశోధనలో తేలింది. 2030 నాటికి ఏఐ మరింత అభివృద్ధి చెందుతుందని, మానవులతో సమానమైన తెలివితేటలు కలిగిన కృత్రిమ మేధస్సుగా పిలిచే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ)గా రూపాంతరం చెంది మానవాళిని శాశ్వతంగా నాశనం చేస్తుందని 'గూగుల్ డీప్‌మైండ్' తన పరిశోధనా పత్రంలో పేర్కొంది. అయితే ఈ ముప్పు ఎలాంటిదో, మానవాళి మనుగడకు ముప్పుఎలా వస్తుందో వెల్లడించలేదు. ఏజీఐ వల్ల ఎదురయ్యే ప్రమాదాలను ఈ అధ్యయనం 4 ప్రధాన క్యాటగిరీలుగా విభజించింది. ఏజీఐతో సమాచార దుర్వినియోగం (డాటా మిస్ యూజ్), మిస్ అలైన్‌మెంట్, మిస్టేక్స్, స్ట్రక్చరల్ రిస్క్‌ లాంటి ప్రమాదాలు ఉన్నాయని ఈ పరిశోధనా పత్రం సహ రచయిత, 'డీప్‌మైండ్' సహ వ్యవస్థాపకుడు షేన్ లెగ్ స్పష్టం చేశారు. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు గూగుల్, ఇతర ఏఐ కంపెనీలు తగిన నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కృత్రిమ మేధస్సును నియంత్రణలో ఉంచడంపైనే ఈ పరిశోధనలో దృష్టి కేంద్రీకరించామని, దాని వల్ల ఎదురయ్యే ముప్పుపై లోతుగా అధ్యయనం చేశామని చెప్పారు. కాగా, మనుషుల కంటే ఎక్కువ తెలివితేటలు కలిగిన ఏజీఐ రాబోతున్నదని, వచ్చే 5 నుంచి 10 ఏండ్లలో దీని ఆవిర్భావం ప్రారంభం కావచ్చని 'డీప్‌మైండ్' సీఈవో డెమిస్ హస్సాబిస్ రెండు నెలల క్రితమే స్పష్టం చేశారు. ఏజీఐ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐకి మరో ముందడుగే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్. ఏఐ అనేది టాస్క్ స్పెసిఫిక్‌గా ఉంటుంది. అంటే మనం ఇచ్చిన పనులను మాత్రమే చేయగలుగుతుంది. కానీ, ఏజీఐ అనేది మానవ మేధస్సు మాదిరిగా అనేక రకాల పనుల నిర్వహణకు అవసరమైన తెలివితేటలను కలిగి ఉండేలా లక్ష్యాలను పెట్టుకుంటుంది. స్పష్టంగా చెప్పాలంటే ఇది మనుషుల మాదిరిగా విభిన్న డొమైన్లలోని జ్ఞానాన్ని అర్థం చేసుకుని, నేర్చుకోవడంతోపాటు ఆ జ్ఞానాన్ని రకరకాల పనుల కోసం అన్వయించగలిగే ఓ యంత్రం.

# తరచూ రక్త విరేచనాలు అవుతున్నాయి



మా బాబుకు పద్నాలుగు ఏండ్లు. ఆరు నెలల నుంచి తరచుగా విరేచనాలు అవుతున్నాయి. విరేచనం కొద్దికొద్దిగా అయ్యింది. కొన్నిసార్లు రక్తం కూడా పడింది. డాక్టర్ దగ్గరకు వెళ్తే మందులు ఇచ్చారు. వాటిని వాడినప్పుడు తగ్గడం.. కొన్నాళ్లకు మళ్లీ విరేచనాలు అవ్వడం సాధారణమై పోయింది. ఈ ఆరు నెలల్లో బరువు తగ్గాడు. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నాడు. పరిష్కారం ఏంటి?

పిల్లలకు అప్పుడప్పుడూ విరేచనాలు కావడం సాధారణమే. వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల అలా జరుగుతుంది. అప్పుడప్పుడూ నీళ్ల విరేచనాలు కూడా అవుతాయి. కొన్నిసార్లు వాంతులతో మొదలవుతాయి. కొన్నిరోజులకు తగ్గుతాయి. తగ్గకపోతే లక్షణాన్ని బటి వైద్యం చేయించాల్సి ఉంటుంది. ఓఆర్ఎస్ నీళ్లు తాగడం, ప్రో బ్యాక్టీరియా పదార్థాలు తినడం వల్ల సాధారణ విరేచనాలు తగ్గుతాయి. కానీ ఆరు నెలల నుంచి పదే పదే విరేచనాలు అవ్వడం, రక్తం పడటం, బరువు తగ్గడం, నీరసంగా ఉండటం మంచి లక్షణాలు కావు. దీనికి ఏదైనా బలమైన కారణం ఉందేమో తెలుసుకోవాలి. ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అనే పేగు సంబంధమైన సమస్యలు ఉంటే ఇలాగే అవుతుంది. దానిని క్రాన్స్ డిసీజ్ అంటారు. ఇది పిల్లలకే కాదు పెద్దలకూ వస్తుంది. పేగుల్లో రియాక్షన్ వల్ల ఇన్‌ఫ్లమేషన్ కలుగుతుంది. ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తం పోవడం వల్ల రక్తహీనత బారినపడతారు. అందువల్ల నీరసంగా ఉంటారు. మీ ఇంట్లో ఇలాంటి లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అన్నది రాయలేదు. బహుశా లేకపోవచ్చేమో! పిల్లల వైద్యులను.. అలాగే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని సంప్రదించి తీవ్రమైన, దీర్ఘకాల వ్యాధి కాదని నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఇది ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అయితే దానికి చికిత్స ఉంది. ప్రత్యేకమైన మందులు వాడుతూ, కొన్ని ఆహార నియమాలు పాటిస్తే తగ్గుతుంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పీడియాట్రీషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని కలవండి.

# పెట్రోలు, డీజిల్ ధరలను రూ.2 లు తగ్గించాలి : సిపిఐ(యం)




విజయవాడ : పెట్రోలు, డీజిల్ ధరలను రూ.2 లు తగ్గించాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. పెట్రోలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేసి అంతర్జాతీయ ముడి చమురు ధరలకనుగుణంగా ధరలను తగ్గించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. రూ.2 లు అదనపు సుంకాన్ని విధించినా ధర పెంచలేదంటూ ప్రజ లను మభ్యపరిచి, మోసపుచ్చటాన్ని సిపిఐ(ఎం) నిరసిస్తున్నదన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గాయనీ, అందుకనుగుణంగా ఇక్కడ కూడా పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాన్ని తగ్గించాల్సింది పోయి ఎక్సైజ్ సుంకాన్ని పెంచి కేంద్ర ప్రభుత్వం తన ఖజానాలో వేసుకోవడం గర్హనీయమ న్నారు. పైగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచలేదని ప్రచారం చేసుకోవడం ప్రజలను మభ్యపరచడమేనన్నారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు పెంచి, తగ్గినప్పుడు ధర తగ్గించకపోవడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేసి పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే లీటరు రూ.2.లు చొప్పున తగ్గించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నదని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పిల్లల తెలివికి కాలుష్యం కాటు



పిల్లలు తమ బాల్యం తొలి సంవత్సరాల్లో ఎక్కువ మోతాదులో కాలుష్యానికి గురవుతే మెదడులో ఆలోచన, శరీర నియంత్రణకు సంబంధించిన భాగాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందట. ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ పరిశోధన ఈ విషయం వెల్లడించింది. వాయు కాలుష్యం పిల్లల మెదడు అభివృద్ధికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించింది. స్పెయిన్ దేశానికి చెందిన బార్సిలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరిగింది. పరిశోధన కోసం 3,626 మంది పిల్లల నుంచి సమాచారం సేకరించారు. వీళ్లంతా పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5, పార్టిక్యులేట్ మ్యాటర్ 10, నైట్రోజన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల కాలుష్యం బారినపడిన ప్రాంతాల్లో నివసించేవాళ్లే. పుట్టినప్పటి నుంచి మూడేండ్ల వరకు వాయు కాలుష్యం బారినపడితే శరీర కదలికలు, వినికిడికి సంబంధించిన మెదడు భాగాల్లో నాడుల మధ్య అనుసంధానం తక్కువగా ఉంటుందని ఈ పరిశోధన ఫలితాలు వెల్లడించాయి. అయితే, ఈ ఫలితాలను కచ్చితంగా నిర్ధారించడానికి మరింత అధ్యయనం అవసరమని పరిశోధకులు తెలిపారు.

# థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్‌కు చెక్



పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. ఆ ఏడాది అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనెస్తీషియాతో స్ట్రోక్ వచ్చిన 24 గంటల్లోగా థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదడులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు. పక్షవాతానికి మాత్రం సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు.

శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. అంటే%ూ% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇక రెండో రకం హెమరేజిక్ స్ట్రోక్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్.

ఎందుకు వస్తుంది?: పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్పైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి.

పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ఉంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల్‌సెల్ ఎనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

ఏం జరుగుతుంది?: మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందో%ూ% ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

సమయం.. అత్యంత కీలకం!: నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్‌లో చేరిస్తే అంత మంచిది.

మొబైల్ స్ట్రోక్ యూనిట్స్: చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, డాక్టర్, నర్సు అందరూ ఉంటారు. రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి యూనిట్లను హైదరాబాద్‌లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గరి మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీటీ స్కాన్‌ను ఉంచలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్‌లో పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్‌కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా!

ఎలా గుర్తించాలి?: మాటలో తేడా రావడం, నత్తి, సరిగ్గా మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం, ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

చికిత్సతో బాగవుతుందా?: పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 15 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరా లు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్‌లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది. రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇది టిష్యూ ప్లాస్మోజెన్ యాక్టివేటర్ (టిపిఎ)లేదా టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్. ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. ఈ ఇంజెక్షన్ వల్ల రక్త సరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుం టుంది. దాంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీ కణాలకు ఆక్సిజన్ అంది, అవి మెరుగుపడ తాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోకపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కు లర్ థెరపీ ద్వారా కేథటర్ పంపి, క్లాట్ తీసేస్తారు. ఇది 6 గంటలలోపు చేయాలి. కొందరిలో 24 గంటల లోపు కూడా చేయవచ్చు. పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో స్ట్రెంథెనింగ్ వ్యాయామాలు చేయిస్తారు. కండరాల్లో స్టిఫ్‌నెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు తిరిగి శక్తి పుంజుకుంటాయి. వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటే చికిత్స అక్కడికక్కడే వెంటనే ఇవ్వొచ్చు. అలా హైదరాబాద్ వరకూ వచ్చే టైం మిగులుతుంది. రోగి కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

సర్జరీ ఏంటి?: సాధారణంగా పక్షవాతం (స్ట్రోక్) వస్తే ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే, ఇద్దరికి సర్జరీ అవసరం అవుతుంది. అయితే, సర్జరీ అనగానే ఇదేదో పెద్ద కోతపెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కేథటర్ గుండా స్టెంట్ రిట్రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగిస్తారు. దీన్ని థ్రాంబెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌ను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టెంట్ రిట్రీవర్‌ను కేథటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టెంట్ రిట్రీవర్ గొడుగు లాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి లాగేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటికి లాగేస్తారు. రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్త ప్రసరణ సాఫీగా కొనసాగుతుంది.

సర్జరీ.. ఎప్పుడు?: రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట్స్‌ను కరిగించాలంటే ఈ థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్‌తోపాటు సర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటల్‌కు తీసుకువచ్చినా సర్జరీ తప్పనిసరి. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకు కూడా సర్జరీ అవసరం ఏర్పడుతుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళు ,, అంతకు ముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం. ఇలాంటివాళ్లకు థ్రాంబెక్టమీ సర్జరీ చేస్తారు. సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటల్‌కు రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంబెక్టమీ మరో దారి చూపి స్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు. ఒకసారి చేసిన తర్వాత కూడా ఈ సర్జరీని ఎన్నిసార్లయినా చేయొచ్చు. సర్జరీ తర్వాత పక్షవాత రోగుల్లో 5 నుంచి 20 శాతం మందిలో మెదడులో వాపు రావొచ్చు. వారికి ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు.

పక్షవాతంతో ఇక భయం లేదు!: ఎంత చెట్టుకు అంత గాలి.. ఇది ఒకప్పటి సామెత. ఎన్ని చెడ్డ అలవాట్లుంటే అన్ని రోగాలు.. ఇది ఇప్పటి మాట. మారిన ఆహార పద్ధతులు, చిన్న వయసులోనే దుర్వ్యసనాల బారినపడటం.. వెరసి ఎప్పుడో 60 ఏండ్లు దాటాక వచ్చే జబ్బులు ఇప్పుడు పాతికేండ్లకే వచ్చిపడుతున్నాయి. అలాంటి వ్యాధుల సరసన పోటీ పడుతున్న జబ్బుల్లో పక్షవాతం ఒకటి. చిన్నవయసులోనే పక్షవాతం బారినపడుతున్న వాళ్ల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, అంగవికలత్వానికి పక్షవాతం రెండో కారణంగా మారింది. అలాగని పక్షవాతం బారినపడ్డామని కుంగిపోనవసరం లేదు. త్వరగా హాస్పిటల్‌లో చేరితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పట్లా జీవించే వీలుంది. పక్షవాతం లక్షణాలు, చికిత్సల గురించి అవగాహన పెంచుకుని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలి.

## అసిడిటీ, గ్యాస్, పొట్టకు సంబంధించిన ప్రతి సమస్యకు పరిష్కారం..

# చిటికెడు ఇంగువ..!

ఈ రోజుల్లో జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలా సార్లు ప్రజలు ఆహారం తిన్న తర్వాత ఎసిడిటీ, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చని మీకు తెలిసిందే. అయితే క్రమరహిత జీవనశైలి, అతిగా తినడం, మసాలా లేదా వేయించిన ఆహారం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం, అధికంగా కెఫిన్ వాడకం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితిలో అసిడిటీ, గ్యాస్ వంటి అన్ని కడుపు సంబంధిత సమస్యల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడంలో మీకు సహాయపడే ఒక ఇంటి నివారణ గురించి ఈ రోజు మేము మీకు చెప్పబోతున్నాం. ఈ పరిస్థితిలో మీరు కూడా కడుపు సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతుంటే మీరు దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో కలుపుకొని తినవచ్చు. మీరు అజీర్ణం, గ్యాస్, అపానవాయువు వంటి సమస్యలను నివారించాలనుకుంటే వంట చేసేటప్పుడు చిటికెడు ఇంగువ జోడించండి. నిజానికి ఇది ఆహారానికి సువాసన, రుచిని జోడించడమే కాకుండా అనేక కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం ఇస్తుంది. నిజానికి ఇంగువ జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ-గ్యాస్ ఏజెంట్ అపానవాయువు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. తరచుగా గ్యాస్‌తో బాధపడేవారు తప్పనిసరిగా తమ ఆహారంలో ఇంగువను ఉపయోగించాలి. ఈ ప్రయోజనాలే కాకుండా కడుపులోని నులిపురుగులను తొలగించడంలో ఇంగువ కూడా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే క్రిమిసంహారక లక్షణాలు అనేక



విధాలుగా ప్రభావవంతంగా ఉంటాయి. ఇంగువ సహజమైన కార్మినేటివ్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల కడుపులో వాపు నుండి అపానవాయువు, జీర్ణక్రియ వరకు అనేక సమస్యలలో ఇది చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. మీరు రోజువారీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తే.. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది కాకుండా ఇంగువ పీరియడ్స్ నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలనొప్పి, వాపు వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడతాయి.

## 18 ఏళ్లలోపు పిల్లలు ఎలా ఇన్వెస్ట్ చేయాలి..


# చిన్న పొదుపు పెద్ద ప్రభావం..!

పిల్లలు చిన్న వయసులోనే పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే జీవితంలో తొందరగా స్థిరపడుతారు. అంతేకాకుండా ఆర్థిక విషయాలపై పట్టు సాధిస్తారు. ఎవరి జీవితంలోనైనా ఇన్వెస్ట్‌మెంట్ అనేది ఎప్పుడో ఒక సమయంలో ప్రారంభం కావాల్సిందే. ఈ ప్రయాణం ఎంత త్వరగా ప్రారంభమైతే దీర్ఘకాలంలో అంత ఎక్కువ ప్రయోజనాలను పొందుతారు. తల్లిదండ్రులు తన బిడ్డ లేదా 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం ఇన్వెస్ట్ చేయాడానికి అనేక ఆప్షన్స్ ఉన్నాయి. ఇవి పిల్లలకు సురక్షితమైనవి దాని నుంచి వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. వాటి గురించి తెలుసుకుందాం. జీవిత బీమా మంచి పెట్టుబడిగా చెబుతారు. చిన్న వయస్సులోనే ఇన్సూరెన్స్ తీసుకుంటే అధిక రాబడిని పొందవచ్చు. ఇది కాకుండా ప్రీమియం కూడా తగ్గుతుంది. అదే సమయంలో రాబడులు పెరుగుతాయి. అంతేకాకుండా జీవిత బీమా ద్వారా పిల్లల జీవితాన్ని కవర్ చేయవచ్చు. పిల్లలు బ్యాంకులో చేయవచ్చు.సురక్షితమైన పెట్టుబడిగా చెబుతారు. పిల్లలు కోరుకుంటే దీర్ఘకాలికచేయవచ్చు. దానిపై మంచి వడ్డీని పొందవచ్చు. అంతేకాకుండా




వారి కోరిక మేరకు సమయాన్ని ఎంచుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. పిల్లలు తమ డబ్బును ఆదా చేసుకోవడానికి పిగ్గీ బ్యాంకులను ఉపయోగిస్తారు. పిల్లలకు ఏ డబ్బు వచ్చినా తమ పిగ్గీ బ్యాంకులో పొదుపు చేస్తారు. పిల్లలు ఆ డబ్బును పిగ్గీ బ్యాంకులో సేవ్ చేయకుండా ప్రతి నెలాఖాతాలో సేవ్ చేయవచ్చు. డబ్బు ఇన్వెస్ట్ చేయడం వల్ల ప్రజలు దానిపై వడ్డీని అధికంగా పొందుతారు.

# యాపిల్ జ్యూస్.. ఇలా చేసుకుని తాగితే బరువు తగ్గుతారు..



ధికబరువు.. ఇది చాలా మందికి అనేక రకాల సమస్యల్ని తెచ్చిపెడుతుంది. ఆహారపు అలవాట్లు, శారీరకశ్రమ లేకపోవడం, పనిభారం, ఒత్తిడి మొదలైనవి కూడా బరువు పెరగడానికి కారణాలు. బరువు తగ్గాలని చాలా ప్రయత్నాలు చేస్తుంటాం. డైట్, వ్యాయామాలు ఎన్నిచేసినా.. బరువు తగ్గడం లేదని ఫీలవుతుంటాం. కేవలం ఇవే కాకుండా.. కొన్ని చిట్కాలు కూడా ప్రభావవంతంగా పనిచేస్తాయి. వాటిలో ఒకటి యాపిల్ జ్యూస్. బరువును తగ్గించే యాపిల్ జ్యూస్ ను ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా తాగితే.. వారంరోజుల్లోనే తేడా కనిపిస్తుంది. మరి బరువును తగ్గించే ఈ జ్యూస్ ను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. గ్రీన్ టీ - 1ప్యాకెట్- యాపిల్ -తరిగినది 1 కప్పు-అల్లం - పావుకప్పు-ఆపిల్ సైడర్ వెనిగర్ - 2 టేబుల్ స్పూన్లు-నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు- ముందుగా గ్రీన్ టీ బ్యాగ్ తీసుకుని 200 మిల్లీలీటర్ల వేడినేటిలో వేసి బాగా నానబెట్టాలి. తర్వాత మిక్సింగ్ జార్ తీసుకుని అందులో 1 కప్పు మీడియం సైజ్ యా పిల్ కట్ చేసి వేయాలి. దానితోపాటు తురిమిన అల్లం, యాపిల్ సైడర్ వెనిగర్, నిమ్మరసం వేసుకోవాలి. తర్వాత చల్లారిన గ్రీన్ టీ వాటర్ సహా.. అన్ని పదార్థాలను వేయాలి. వీటన్నింటినీ మిక్సీలో పేస్ట్ లాగా వేసి గ్రైండ్ చేసుకోవాలి. ఇలా తయారు చేసిన బరువును తగ్గించే జ్యూస్ ను ఫిల్టర్ చేయకుండా ఉదయం, సాయంత్రం తాగాలి. దీనితోపాటు సరైన డైట్ పాటించాలి. కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం మంచిది కాదు. ప్రాసెస్ చేసిన ఆహారాలను తినరాదు. నాన్ వెజ్ ఇష్టపడేవారైతే.. చేపలు, రొయ్యలను తినడం మంచిది. మటన్ కు వీలైనంత దూరంగా ఉండాలి.

## ఆదాయ పన్నును లెక్కించడం ఎలా..?


# ఈ టెక్నిక్స్‌తో చాలా ఈజీగా నేర్చుకోవచ్చు..




ఆదాయ పన్నును లెక్కించడం చాలా మందికి పెద్ద సమస్య. అందుకే నిపుణుల సహాయం తీసుకుంటారు. ఆదాయం ఎక్కువగా ఉన్నవారు, వివిద మార్గాల ద్వారా ఆదాయం ఉన్నవారు సర్టిఫైడ్ నిపుణుల సహకారం తీసుకోవడం మంచిదే. కానీ, వేతన జీవులు, పెద్దగా ఇతర ఆదాయ మార్గాలు లేనివారు సొంతంగానే ఆదాయ పన్నును లెక్కించుకుని, ఐటీఆర్ ను ఫైల్ చేయవచ్చు. ఉద్యోగ, వ్యాపారాల ద్వారా వచ్చే ఆదాయంపై ఆదాయ పన్ను (%×అఞశీఎవ ఋఇ%) ను ప్రభుత్వం విధిస్తుంది. వేతన జీవులకు, వారి సంపాదనపై ఆదాయపు పన్నును ఎలా లెక్కించాలో అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఇందులో పన్ను రేట్లను తెలుసుకోవడమే కాకుండా, మీకు అర్హత ఉన్న వివిధ మినహాయింపుల గురించి కూడా తెలుసుకోవడం మంచిది. ఇన్ కం టాక్స్ ను లెక్కించడంలో సహాయపడే టూల్స్ ఇంటర్నెట్ లో చాలా ఉన్నాయి. 1. మీ స్థూల ఆదాయాన్ని గుర్తించండి:మినహాయిం పులను పరిగణనలోకి తీసుకోవడానికి ముందు మొత్తం వార్షిక ఆదాయాన్ని గుర్తించాలి. ఉదాహరణకు, మీ జీతం నెలకు రూ. 83,333 అయితే, మీ వార్షిక స్థూల ఆదాయం రూ. 83,333 %ఇ% 12ా రూ. 10,00,000 అవుతుంది. 2. మినహాయింపులు, అలవెన్సులు: ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఏ) వంటి కొన్ని అలవెన్సులను మినహాయించవచ్చు. మీ హెచ్ఆర్ఏ మినహాయింపు ఏడాదికి రూ.1,20,000 అనుకుందాం. అప్పుడు, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 10,00,000 - రూ. 1,20,000ా రూ. 8,80,000 అవుతుంది. 3. సెక్షన్ 80సీ కింద మినహాయింపులు: మీరు వివిధ సెక్షన్ల కింద మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఒకవేళ మీరు పిపిఎఫ్ లో రూ .1,50,000 పెట్టుబడి పెడితే, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 8,80,000 - రూ. 1,50,000ా రూ. 7,30,000 లకు తగ్గుతుంది. 4. స్లాబ్ ల వారీగా: పన్ను రేట్లు స్లాబ్ ల వారీగా ఉంటాయి. ఒకవేళ, మీ ఆదాయం 10% పన్ను రేటు పరిధిలోకి వస్తే..మీరు మీ ఆదాయమైన రూ. 7,30,000 లలో 10శాతమైన రూ. 73,000 లను పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. 5. సెస్ మరియు సర్ చార్జ్: వర్తించే వారికి, హెల్త్ సెస్, ఎడ్యుకేషన్ సెస్ సాధారణంగా 4% ఉంటు ంది. అంటే, మీరు చెల్లించే పన్నుపై 4% సెస్ మొత్తం కలుస్తుంది. అంటే, మీరు చెల్లించే మొత్తం రూ. 73 వేలు అయితే, దానిపై 4% సెస్ రూ. 2,920 కలిపితే, మొత్తం పన్ను రూ. 75,920 అవుతుంది. 6. టిడిఎస్ (): మీ యజమాని ఇప్పటికే కొంత పన్నును మినహాయించినట్లయితే, ఆ మొత్తాన్ని పన్ను నుంచి తగ్గించవచ్చు. అంటే, ఒకవేళ మీ ఎంప్లాయర్ రూ. 15 వేలు మినహాయిస్తే, మీరు చెల్లించాల్సిన మొత్తం రూ. 75,920 - రూ. 15,000 రూ. 60,920 లకు చేరుతుంది.

## క్యాబేజీ వారానికి ఒక్కసారి తీసుకుంటే చాలు

# ఈ సమస్యలకు చెక్ పెట్టినట్లే



మన రోజువారి ఆహారంలో కచ్చితంగా ఆకుకూరలు మరియు కూరగాయలు ఉండాలి అని ఆరోగ్య నిపుణులు ఎప్పుడు చెబుతూ ఉంటారు. విటితో మన శరీరం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. అయితే అన్ని కూరగాయలతో పాటుగా క్యాబేజీ కూడా కచ్చితంగా తినమని చెబుతూ ఉన్నారు. కానీ చాలామంది దీనిని తినటానికి అస్సలు ఇష్టపడరు. అయితే క్యాబేజీలో ఉండే పోషకాలు మరియు ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే ఇకనుంచి తినకుండా అసలు ఉండలేరు. క్యాబేజీ రోగనిరోధక శక్తి ని పెంచే గుణం ఉంది అని నిపుణులు అంటున్నారు. అయితే షుగర్, థైరాయిడ్ సమస్యలపై క్యాబేజీ ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొంటుంది అని అంటున్నారు. ఈ క్యాబేజీ తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం.. క్యాబేజీలో నీరు అనేది ఎక్కువ శాతం ఉంటుంది.దీనిలో కేలరీలు కూడా చాలా తక్కువ ఉంటాయి. ఇది మనకు రోజంతటికి కావలసిన హైడ్రేట్ ను ఇస్తుంది. అయితే బరువు తగ్గాలి అని ప్రయత్నించే వారికి కూడా ఇది చాలా మంచిది. దీని పచ్చిగా సలాడ్,సూప్ లాంటివి కూడా చేసుకొని తీసుకోవచ్చు. దీనిలో ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉన్నాయి. అంతేకా క క్యాబేజీలో ఫైబర్, విటమిన్ కే,సి కూడా ఉన్నాయి. ఇది జీ ర్ణ ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. ఇది ఎంతో ప్రాణాంతకమైన గుండె కాన్సర్ సమస్యల నుండి కూడా ఇది ఎంతగానో రక్షిస్తుంది ఈ క్యాబేజీలో యాంటీ హైపర్ గ్లైసోమిక్ గుణం అనేది ఉంటుంది. ఇది మధుమేహ బాధితులకు ఎంతో మేలు చేస్తుంది. ఇది డయాబెటిస్ నెఫ్రోపతి నుండి కూడా ఎంతగానో రక్షిస్తుంది. ఇది రక్తంలో ఉండే చక్కెర స్థాయిలను కూడా నిర్వహించి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.అలాగే షుగర్ ఉన్నటువంటి వారు కచ్చితంగా వారి డైట్ లో క్యాబేజీని చేర్చుకుంటే చాలా మంచిది అని నిపుణులు అంటున్నారు.క్యాబేజీలో గ్లూకో సైనోలేట్స్ మరియు సల్ఫర్ ఉంటుంది. అంతేకాక క్యాబేజీలో యాంటీ ఇన్ఫ్ల మెంటరీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇది క్యాన్సర్ ను తగ్గిస్తుంది. అయితే క్యాన్సర్ కణాలు కూడా అభివృద్ధి చెందకుండా కూడా రక్షిస్తుంది. క్యాబేజీ అన్నీ సీజన్లో కూడా మార్కెట్లలో అందుబాటులో ఉంటుంది జీర్ణక్రియ : దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. క్యాబేజీ చెడు కొలెస్ట్రాలను తగ్గించి, అలాగే మంచి కొలెస్ట్రాలను పెంచగలదు. ఇది కడుపు అల్సర్ రాకుండా కూడా చేస్తుంది. ఈ క్యాబేజీని డైట్ లో చేర్చుకోవటం వలన మన శరీర పనితిరు కూడా ఎంతో మెరుగుపడుతుంది.అయితే ఫైబర్ ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మలబద్ధక సమస్యలు ఉండి కూడా దూరంగా ఉండవచ్చు. శరీరంలో మంట,వాపు సమస్యలకు కూడా క్యాబేజీ చెక్ పెట్టుతుంది.

## ప్రతిరోజు రాగి జావా

# తాగితే ఇన్ని ప్రయోజనాలా..?

కొద్దీ సంవత్సరాలుగా అనేకమంది సాంప్రదాయ కాఫీకి బదులుగా ఆరోగ్య ప్రయోజనాల ప్రత్యామ్నాయంగా రాగి జావా బాగా ప్రజాదరణ పొందింది. ఈ రాగి జావా గొప్ప రుచిని, రాగి యొక్క శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో మిళితం చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన డ్రింక్ గా మారుతుంది. రాగి జావా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో ఓ సారి చూద్దాం. రాగి జావాలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి అస్థిర అణువులు. ఇవి కణాలకు నష్టం కలిగిస్తాయి. అంతేకాకుండా క్యాన్సర్, గుండె జబ్బులు, వృద్ధాప్యంతో సహా వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, మీరు మీ కణాలను దెబ్బతినకుండా రక్షించుకోవచ్చు. దాంతో మనం దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. వాపు అనేది గాయం కలిగినప్పుడు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. కానీ., దీర్ఘకాలిక వాపు ఆర్థరైటిస్, డయాబెటిస్, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది దారితీస్తుంది. రాగి జావాలో యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఎంతగానో సహాయపడతాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా.. మీరు తాపజనక పరిస్థితులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. రాగి జావాలోని కెఫిన్ కంటెంట్ జ్ఞాపకశక్తి, దృష్టి, మానసిక స్థితితో సహా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కెఫిన్ఒక ఉద్దీపనకారిగా పనిచేస్తుంది. ఇది అప్రమత్తత, ఏకాగ్రతను పెంచుతుంది. రోజంతా దృష్టి కేంద్రీకరించడం, ఉ



త్పాదకతను సులభతరం చేస్తుంది. అదనంగా, రాగి జావాలోని యాంటీఆక్సిడెంట్లు మెదడును వయస్సు సంబంధిత క్షీణత నుండి రక్షించడంలో కూడా పాత్ర పోషిస్తాయి.

ఇది అల్జీమర్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రాగి ఒక ముఖ్యమైన ఆరోగ్యకరమైన ఖనిజం. ఇది రోగనిరోధక పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. రాగి జావా తాగడం ద్వారా.. మీరు మీ శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి, అంటువ్యాధులు, అనారోగ్యాల నుండి మీ రక్షణను బలోపేతం చేయడానికి ఎంతగానో సహాయపడవచ్చు. రాగి యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉందని తేలింది. ఇది హానికరమైన బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో శక్తివంతమైన మిత్రదేశంగా మారింది. మీ దినచర్యలో రాగి జావాను చేర్చడం ద్వారా, మీరు మీ రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వవచ్చు.

# డైలీ రెండే రెండు చెంచాల నెయ్యి తింటే ఏమవుతుందో తెలుసా..?

నెయ్యి.. అనేది అనేక పోషక విలువలు కలిగిన పదార్థం. అందుకే.. నెయ్యి తినాలని సూచిస్తుంటారు.. అయితే.. నెయ్యిలో కొవ్వు ఎక్కువగా ఉంటుందని, దీన్ని ఆహారంగా తీసుకోవడంవల్ల బరువు పెరుగుతామని.. నెయ్యి ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాలు కలుగుతా యని భావిస్తుంటారు. అందుకే.. చాలా మంది నెయ్యిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే.. అలాంటివన్నీ అపోహలు మాత్రమేనని చెబుతు న్నారు ఆయుర్వేద నిపుణులు.. నెయ్యిని తీసుకోవడం

ఆరోగ్యానికి చాలామంచిదని చెబుతున్నారు. అయితే, ప్రతిరోజూ రెండు చెంచాల ఆవు నెయ్యి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. భోజనం చేసేటప్పుడు నెయ్యిలో రెండు చెంచాల నెయ్యి కలుపుకుంటే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. ఇంకా శరీరానికి శక్తి అందిస్తుంది.. గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలను నివారిస్తుంది. నెయ్యిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాల్షియం దంత, ఎముక సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలంలోని మలినాలను తొలగిస్తుందని నిపుణులు చెబుతున్నారు



# మధుమేహం రోగులకు సంజీవిని పనస పండు..

పనస పండు శరీరంలోని గ్లూకోస్, ఇన్సులిన్, గ్లెసెమిక్ స్థాయులను నియంత్రిస్తుంది. ఫలితంగా రక్తంలోని చక్కెర నిల్వలు నియంత్రణలో ఉంటుంది. పచ్చిజాక్‌ఫ్రూట్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.జాక్‌ఫ్రూట్‌లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు రిబోఫ్లావిన్, మెగ్నీషియం, పొటాషియం, రాగి మరియు మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. జాక్‌ఫ్రూట్ తీసుకునేటప్పుడు, అతిగా తినడం వల్ల హాని కలుగుతుంది. కాబట్టి పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. మీ రోజువారీ ఫైబర్ అవసరాన్ని తీర్చడానికి అర కప్పు లేదా 75 గ్రాముల జాక్‌ఫ్రూట్ తినవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు పండిన జాక్‌ఫ్రూట్ కంటే పచ్చి జాక్‌ఫ్రూట్ అంటే గింజలు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది తక్కువ చక్కెర కంటెంట్, చాలా తక్కువ కేలరీల కంటెంట్ కలిగి ఉంటుంది. పచ్చి పనస కాయలో యాసిడ్ స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు రోజూ తీసుకునే కార్బోహైడ్రేట్స్ స్థానంలో పనస పండ్లను తీసుకోవచ్చు.



# యుద్ధానికి కాలు దువ్వడం దేనికి..?



రష్యాపై యూరప్ దేశాలు యుద్ధానికి తలపడే ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రస్తుతం ఒక చిక్కు సమస్యగా కనిపిస్తోంది. రష్యా యూరప్‌ను ఆక్రమించుకునే దురుద్దేశ్యంతో వ్యవహరిస్తోందంటూ యూరప్ దేశాలు పదే పదే చేస్తున్న ప్రచారం బొత్తిగా అర్థం లేనిది. గతంలో అమెరికా గోర్బచేవ్‌కు ఇచ్చిన హామీ ప్రకారం నాటో తూర్పు దిశగా (రష్యా వైపుగా) విస్తరించేందుకు పూనుకోకూడదు. కాని, ఆ హామీని ఉల్లంఘించి రష్యాను రెచ్చగొట్టింది నాటో సభ్య దేశాలే. ప్రత్యేకించి అమెరికా, బ్రిటన్ పూనుకుని రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మిన్స్క్‌లో కుదిరిన శాంతి ఒప్పందాన్ని భగం చేశాయి. ఆ ఒప్పందం గనుక అమలులోకి వచ్చి వుంటే అసలు యుద్ధమే జరిగేది కాదు. రష్యాను ఎలాగైనా లొంగదీసుకుని అక్కడ ఉన్న సహజ వనరుల మీద తన పెత్తనాన్ని చెలాయించాలన్నదే నాటో దేశాల లక్ష్యం. బోరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్షుడిగా ఉన్న స్వల్ప కాలంలో పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు రష్యాను తమ పెత్తనం కిందకు తెచ్చుకోవచ్చునన్న కలలు కన్నారు. కాని ఆ కల ఎక్కువ కాలం నిలవలేదు. కాని వాళ్ళ ఆశలు మాత్రం అలానే ఉన్నాయి. అందుకే ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో సోవియట్ యూనియన్ యూరప్‌ను ఆక్రమించు కుంటుందంటూ సాగించిన తప్పుడు ప్రచారాన్నే మళ్ళీ ఇప్పుడు తలకెత్తుకున్నారు. అర్థం పర్థం లేని ఈ ఎత్తుగడ పైకి చూస్తే చిన్నపిల్లలాటలా కూడా అనిపిస్తోంది.

అయితే ఇక్కడో ప్రశ్న తలెత్తుతుంది. ఒకపక్క అమెరికా ఎలాగైనా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలన్న పట్టుదలతో ఉంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంలోనే అంతర్లీనంగా రష్యా ఎటువంటి దురాక్రమణకూ పాల్పడలేదని అంగీకరించినట్టైంది. అయినప్పటికీ, యూరప్ ఇంకా 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ఎందుకు కొనసాగిస్తోంది? ఈ ప్రశ్న ముఖ్యంగా జర్మనీ విషయంలో బాగా వర్తిస్తుంది. రష్యాపై ఆంక్షలు విధించిన కారణంగా గణనీయంగా నష్టపోయిన దేశం జర్మనీయే. అంతవరకూ చౌకగా లభిస్తున్న రష్యన్ ముడిచమురు బదులు ఖరీదైన అమెరికన్ ముడిచమురును కొనవలసి వచ్చింది. దాని ఫలితంగా జర్మనీలో ఉత్పత్తి ఖర్చు బాగా పెరిగిపోయింది. దాంతో పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాలను వేరే దేశాలకు తరలించడం ప్రారంభించారు. ఆ విధంగా జర్మనీలో పరిశ్రమలు మూతబడడంతో బాటు, అక్కడి ప్రజల జీవన వ్యయం కూడా బాగా పెరిగిపోయింది. ఉక్రెయిన్ యుద్ధం గనుక ముగిసిపోతే దాని వలన జర్మనీకి తక్కిన దేశాల కన్నా ఎక్కువగా ఊరట లభిస్తుంది. దాని ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. అయినప్పటికీ జర్మనీ ఇంకా రష్యా మీద యుద్ధానికి కాలు దువ్వడం దేనికి?

ఈ పరిణామాలను బట్టి సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం, పోటీ మళ్ళీ తీవ్రం అవుతున్నట్టు నిర్ధారణకు రాకూడదు. ఆ యా బడా పెట్టుబడిదారీ ఆధిపత్య వర్గాల మధ్య శత్రుత్వం నెలకొని వుంటే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం పెరగడానికి దారి తీస్తుంది. కాని ఇక్కడ అటువంటి శత్రుత్వం లేదు. రష్యా ఎడల అనుసరించవలసిన వైఖరి విషయంలో వేరు వేరు దృక్పథాలు ఉన్నాయి. అంతే. లెనిన్ వివరించినట్టు, బడా పెట్టుబడిదారీ కూటములు వివిధ భౌగోళిక ప్రాంతాలపై ఆధిపత్యం కలిగివుండిన కాలంలో వాటి మధ్య శత్రుత్వం తలెత్తే అవకాశం ఉంటుంది. కాని ఇప్పుడు ప్రపంచం మొత్తాన్ని చుట్టుముట్టిన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతోంది. అందుచేత సామ్రాజ్యవాద దేశాల నడుమ వైరుధ్యం చడీ చప్పుడూ లేకుండా ఉంటుంది. పైగా ఇప్పుడు జర్మనీ గాని, తక్కిన యూరోపియన్ దేశాలు గాని రష్యాతో శాంతి సంధి కుదుర్చుకోవడం తప్ప ఘర్షణను కొనసాగించడం వలన ఎటువంటి ప్రయోజనాలూ పొందలేవు. పైగా, ఎంతకాలంపాటు ప్రస్తుత యుద్ధం కొనసాగినా, దాని ద్వారా రష్యాను ఓడించడం ఏవిధంగానూ సాధ్యం కాదు. అయితే ఇక్కడ ఒక వాదనను చేయవచ్చు. అమెరికా రక్షణ ఛత్రం నీడలో ఇంతవరకూ ఉక్రెయిన్ యుద్ధం కొనసాగింది. ఇప్పుడు అమెరికా పక్కకు తప్పుకుంటానని అంటోంది. అట్టి పరిస్థితిలో ఆ యుద్ధాన్ని కొనసాగించడానికి యూరప్ దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచడం అవసరమే కదా. అలా చేయకపోతే, రేపొద్దున ఎటువంటి సంధి కుదిరినా, అందులో యూరప్ దేశాల ప్రయోజనాలను కాపాడుకోవడం సాధ్యం కాదు. అలారక్షణ వ్యయంపెంచాలంటే సంక్షేమ చర్యల మీద చేసే ఖర్చు తగ్గించి ఆ మేరకు రక్షణ వ్యయాన్ని పెంచాలి. అప్పుడు ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. ఆప్రజలకు సర్దిచెప్పితమచర్యను సమర్థించుకోడానికి 'రష్యా దురాక్రమణ' ప్రచారాన్ని ముందుకు తెస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భారీ ద్రవ్య లోటును ఆమోదించదు. అటువంటి లోటు వలన ఆర్థిక కార్యకలాపాలు మందగిస్తాయని, పెట్టుబడిదారీ స్వేచ్ఛకు భారీ ద్రవ్య లోటు ఆటంకం అని అది భావిస్తుంది. అయితే ఒక పొరుగు దేశం నుండి ప్రమాదం ముంచుకొస్తోందన్నప్పుడు ఇటువంటి అభ్యంతరానికి అంతగా బలం ఉండదు. పైగా యుద్ధ ప్రయత్నాలు కూడా ఆర్థిక కార్యకలాపాలను, ఉపాధిని పెంచుతాయి. అందుచేత ద్రవ్యలోటు పెంచడానికి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి గల అభ్యంతరాన్ని పక్కకు పెట్టవచ్చు. తాజాగా జర్మనీ తన రాజ్యాంగాన్ని సవరించి ప్రభుత్వ రుణ పరిమితిని పెంచుకోడానికి చట్టం చేసింది. యుద్ధ ప్రమాదం రష్యా నుండి పొంచి వుందని ప్రచారం చేయడం ద్వారా సంక్షేమ చర్యలకు కోతలు పడినందువలన ప్రజల్లో తలెత్తే వ్యతిరేకతను కూడా చల్లార్చవచ్చు.

అయితే ఈ వాదన కొంతవరకూ సమంజసంగానే ఉన్నా, ప్రస్తుత పరిస్థితిని పూర్తిగా వివరించడానికి ఇది సరిపోదు. రష్యాతో యుద్ధానికి కాలు దువ్వే ధోరణి యూరోపియన్ దేశాలలో ట్రంప్ అధికారంలోకి రావడానికి మునుపే తలెత్తింది. పచ్చి మితవాద, నయా ఫాసిస్టు రాజకీయ కూటములలో కన్నా, మధ్యేవాద ఉదార బూర్జువా కూటములే ఎక్కువగా ఈ రష్యన్ ప్రమాదం గురించి చాలా బలంగా ప్రచారం చేస్తున్నాయి. ఉదాహరణకు జర్మనీ లోని పచ్చి మితవాద పార్టీ ఎఎఫ్‌డి జర్మనీని మరింత సైనికీకరణ చేయడానికి గాని, అణ్వాయుధాలను సమకూర్చుకోడానికి కాని వ్యతిరేకించదు. బలంగానే సమర్థిస్తుంది, కాని ఆ పార్టీ కన్నా ఎక్కువగా ఇప్పుడు అక్కడ అధికారంలో ఉన్న సోషల్ డెమొక్రాట్లు, ఫ్రీ డెమొక్రాట్లు, గ్రీన్స్ లేదా ఇటీవల విజయాలు సాధించిన క్రిస్టియన్ డెమొక్రాట్-క్రిస్టియన్ సోషల్ యూనియన్ కూటమి ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఎక్కువగా రెచ్చిపోతున్నాయి. ఇటలీలోని నయా ఫాసిస్టు మెలనీ కాని, హంగరీ లోని నయా ఫాసిస్టు ఓర్బన్ కాని ఈ విషయంలో అంతగా రెచ్చిపోవడం లేదు.

## ఇండస్ట్రీలోకి రావడానికి తెలుగు అమ్మాయిలు భయపడుతున్నారు: వైష్ణవి

షార్ట్ ఫిల్మ్ లతో కెరీర్ మొదలు పెట్టి, వెబ్ సిరీస్ లతో పాప్యులర్ అయిన అచ్చ తెలుగు అమ్మాయి వైష్ణవి చైతన్య... తొలి సినిమా 'బేబి'తో స్టార్ అయిపోయింది. ప్రస్తుతం హీరో సిద్దూ జొన్నలగడ్డ సరసన 'జాక్' మూవీలో నటిస్తోంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో వైష్ణవి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావు అనే ప్రచారం ఎందుకు జరిగిందో కానీ... ఆ ప్రచారం వల్లే చాలా మంది అమ్మాయిలు ఇండస్ట్రీకి రావాలనే ఆలోచన చేయడం లేదని వైష్ణవి చెప్పింది. ఇండస్ట్రీలోకి రావాలనే ప్రయత్నమే చేయకపోతే ఎలాగని ప్రశ్నించింది. ఓపికతో ప్రయత్నిస్తే అవకాశాలు వస్తాయని... దానికి తానే ఉదాహరణ అని చెప్పింది. అవకాశాలు రావు అని భయపడి ఆగిపోయే బదులు గట్టిగా ప్రయత్నిస్తే అవకాశాలు మీ తలుపు తడతాయని... ఇండస్ట్రీలోకి రావాలనుకునేవారికి ఇదే తానిచ్చే సలహా అని చెప్పారు.



## అషూకి బ్రెయిన్ ట్యూమర్...!




జూనియర్ సమంతగా పేరు తెచ్చుకున్న అషూ రెడ్డి బిగ్ బాస్ షోతో మంచి పాపులారిటీ తెచ్చుకుంది. మొదట్లో టిక్ టాక్ వీడియోలు, రీల్స్ చేసుకుంటూ వచ్చిన ఈ అమ్మడు ఛల్ మోహన్ రంగా సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఇందులో అషూ నటనకి ఇంప్రెస్ అయిన బిగ్ బాస్ నిర్వాహకులు ఆమెకి షోలో పాల్గొనే ఛాన్స్ ఇచ్చారు. బిగ్ బాస్ తర్వాత అషూ రేంజ్ పెరిగిపోయింది. అషురెడ్డి రెండు సార్లు బిగ్‌బాస్‌లో అడుగుపెట్టింది. కానీ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది. చూడ్డానికి అచ్చం సమంత లాగే ఉండే ఆమెకు జూనియర్ సామ్ అనే బిరుదు రాగా, అది తనకు ఇష్టం లేదని చెప్పుకొచ్చింది. తనని అషురెడ్డిగానే ప్రేక్షకులు గుర్తించాలని కోరకుంటున్నట్లు తెలిపింది. అయితేఎంతో చలాకీగా సరదాగా ఉండే అషురెడ్డికి బ్రెయిన్ ట్యూమర్ వచ్చిందట. హెయిర్ తీసేసి సర్జరీ కూడా చేసినట్టు తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 2024లో కామాఖ్య టెంపుల్‌కి వెళ్లినప్పుడు తనకి విపరీతమైన తలనొప్పి వచ్చిందట. ఐదు రోజుల పాటు డోలో వేసుకున్నా కూడా నొప్పి తగ్గలేదు. తల అంతా బరువుగా ఉండేది. తల కూడా లేపలేని పరిస్థితి వస్తే.. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లి టెస్టులుచేయించుకన్నాను. అప్పుడు బ్రెయిన్ లో టమాటా సైజ్ అంతా ట్యూమర్ ఉందట. అది చూసి డాక్టర్స్ షాక్ అయ్యారు. ఎలాంటి లక్షణాలు లేకుండా ట్యూమర్ ఉండటం అందరిని ఆశ్చర్యపరిచింది. అయితే అపోలో ఆసుపత్రిలో ఆపరేషన్‌కి రెడీ చేశారు. డబ్బులు ముందు ఏమి అడగకుండానే సర్జరీ చేశారు. ఆసుపత్రిలో 10 రోజులు ఉన్నాను. సర్జరీ టైమ్‌లో సగం జట్టు తీసారు. అయితే ట్యూమర్ తీసేటప్పుడు నరాలు డిస్టబ్ అయితే మెమొరీ లాస్ అవ్వొచ్చు లేదంటే ఏదైన జరగొచ్చు అని ముందే నన్ను ప్రిపేర్ చేశారు. కాని ఆపరేషన్ బాగానే అయింది. గట్టిగా మాట్లాడలేకపోయాను. ఆరు నెలలు రెస్ట్ తీసుకోవాలని చెప్పారు కాని ఖాళీగా కూర్చోలేక రెండు నెలలకే షూట్‌కి వెళ్లాను. హెయిర్ స్టయిలిష్టు విగ్స్ తో సెట్ చేయడానికి ఎంతో కష్టపడ్డారు. పనిలో పడడం వల్లనే త్వరగా రికవరీ అయ్యాను అని అషూ పేర్కొంది. అయితే ఎంతో సరదా సరదాగా ఉండే అషూ ఇన్ని బాధలు పడిందా అని అందరు ఆశ్చర్యపోతున్నారు.

## రష్మిక- విజయ్ దేవరకొండల దాగుడుమూతలాట..!



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే%ౄ% చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫొటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే%ౄ% విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.

## రాంచరణ్ పెద్ది గ్లింప్స్.. బాక్సాఫీస్ రికార్డులు బద్దలే..!




లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు తెరకెక్కిస్తున్నారు. కాగా ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. పెద్ది గ్లింప్స్‌తో రిలీజ్‌కు ముందే రికార్డుల వేట షురూ చేశాడు రాంచరణ్. విడుదలైన 24 గంటల్లోనే పెద్ది గ్లింప్స్ 36.5 మిలియన్లకు పైగా వ్యూస్‌తో టాక్సిక్ గ్లింప్స్ వ్యూస్‌ను అధిగమించి అదిరిపోయే ఫీట్ నమోదు చేసింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో పెద్ది బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలుపెట్టినట్టు ఫిక్సయిపోతున్నారు అభిమానులు, మూవీ లవర్స్.

ఫస్ట్ షాట్ అంటూ విడుదల చేసిన గ్లింప్స్‌లో ఒకటే పని చేయడానికి.. ఒకే లాగా బతకడానికి ఇంత పెద్ద బతుకెందుకు. ఏదేమైనా ఈ నెల మీద ఉన్నప్పుడే చేసేయాలి. పుడతామా ఏంటి మళ్లీ అని రామ్ చరణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీలో రామ్ చరణ్ గల్లీ క్రికెటర్‌గా కనిపించ బోతున్నట్టు గ్లింప్స్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ పాన్‌ఇండియా చిత్రంలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు. బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్ ఫేం దివ్యేందు శర్మ విలన్‌గా నటిస్తున్నాడు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215